ప్రో॥ యెనుముల చిరంజీవి
8985919087
8096949006
9133886993
YVR ఫామ్స్ నాటుకోళ్ళు & కౌజు పిట్టలు
హోల్‌సేల్ వ్యాపారం
ఆసిల్ నాటుకోడి పిల్లలు, కడక్‌నాథ్ గిన్నెకోడి, కౌజు పిట్టలు, టర్కీ పిల్లలు అమ్మబడును.
యూనియన్ బ్యాంక్ ఎదురు, పొన్నపల్లి, చెరుకుపల్లి (మం), బాపట్ల జిల్లా.
కె.వి.పి. కాలనీ ఎదురు, లాల్‌పురం రోడ్, చుట్టుగుంట, గుంటూరు.
పవర్ గ్రిడ్ ప్రక్కన, మటన్ షాపుల దగ్గర, నున్న, విజయవాడ.
ఆర్డరుపై డోర్ డెలివరి సౌకర్యం కలదు.

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం విలేఖరులు కావలెను లక్ష్యం TV NEWS
లక్ష్యం దిన పత్రిక 13 వసంతాలు పూర్తిచేసుకొని14 వ వసంతంలో అడుగిడిన నేపధ్యంలో " తెలుగు రాష్ట్రాల్లో అపార అభిమానం పొంది ఎందరో పాఠకుల మానస పుత్రికగా వెలుగొందుతున్న లక్ష్యం తెలుగు దిన పత్రికకు"
తెలుగు రాష్ట్రాల్లో జిల్లా వారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
లక్ష్యం మాస పత్రికకు & లక్ష్యం టీవి కి జిల్లాలవారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
లక్ష్యం తెలుగు దినపత్రిక
జనరల్ మేనేజర్, లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్: 7093410700

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:245 బుధవారం ,29-10-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో

# నిరంతర పర్యవేక్షణ




- వాగులు పొంగే అవకాశం ఉన్న చోట్ల మరింత అప్రమత్తం
డ్రోన్ల ద్వారా ముంపు ప్రాంతాన్ని, గాలుల విధ్వంసాన్ని గుర్తించి పునరుద్ధణ పనులు
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి మొంథా తుఫాను ప్రభావంపై సీఎం చంద్రబాబు సమీక్ష

**మంగళగిరి అక్టోబరు 28 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులకు దిశానిర్దేశం చేశారు. వర్ష ప్రభావంతో ఆకస్మికంగా వాగులు పొంగి ప్రవహించే అవకాశం ఉన్న ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మంగళవారం ఆర్టీజీఎస్ నుంచి మొంథా తుపాను ప్రభావంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో కలిసి సమీక్షించారు. గతంలో వచ్చిన తుఫాన్ల కారణంగా జరిగిన నష్టాన్ని బేరీజు వేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం మొంథా తుఫాను కోస్తాంధ్ర తీరానికి అత్యంత సమీపంగా వస్తోందని.. ఈ అర్ధరాత్రికి కాకినాడకు దక్షిణంగా చేరుకుని తీరాన్ని దాటే అవకాశముందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుతం కాకినాడ, మచిలీపట్నం, విశాఖ తదితర తీరప్రాంతాల్లో వర్షాలు, గాలుల తీవ్రత ఎక్కువగా ఉందని సీఎంకు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం తుఫాను తీరం దాటే అవకాశం ఉన్న కాకినాడ పరిసర ప్రాంతాలకు మరిన్ని రెస్క్యూ బృందాలను, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను పంపాలని ఆదేశించారు. గాలులు, వర్ష తీవ్రతను అంచనా వేస్తూ అందుకు తగినట్టుగా యంత్రసామాగ్రిని, సమాచార పరికరాలను అత్యవసర యంత్రాలను, బృందాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రెండు రోజుల నుంచి రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షానికి ఎంత ప్రాంతం నీట మునిగింది...? ఏయే వాగులు పొంగే ప్రమాదం ఉందో అంచనా వేసి లోతట్టు ప్రాంతాల వారిని అప్రమత్తం చేయాలని ఆదేశించారు. నిర్దేశిత గ్రామ వార్డు సచివాలయాల నుంచి క్షేత్రస్థాయి సమాచారం తెప్పించుకుని విశ్లేషించుకోవాలన్నారు. గతంలో హుద్ హుద్ తుఫాను సృష్టించిన విధ్వంసం నుంచి ప్రజలను నాలుగు రోజుల్లో తిరిగి బయటకు తెచ్చామని సీఎం గుర్తు చేశారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో సోమవారం నుంచి భారీ వర్షాలు నమోదైనందున ఆ ప్రాంతంలోని ఎర్రకాలువకు ఎగువ నుంచి ఆకస్మాత్తుగా ప్రవాహాలు వచ్చే అవకాశం ఉందని లోతట్టు ప్రాంతాలను అప్రమత్తం చేయటంతో పాటు అధికార యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలని సీఎం ఆదేశించారు.

ప్రభావిత ప్రాంతాల్లో తక్షణం పునరుద్ధణ చర్యలు


గడచిన 24 గంటల్లో విశాఖ, కోనసీమ, శ్రీకాకుళం, అనకాపల్లి, పశ్చిమగోదావరి, నెల్లూరు తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదయ్యాయని అధికారులు వివరించారు. మొంథా తుపాను ప్రభావం కారణంగా వర్ష ప్రభావిత జిల్లాల్లోని 1.92 కోట్ల మందికి భారీ వర్ష సూచనలకు సంబంధించిన సమాచారాన్ని మొబైల్ ఫోన్లకు పంపామని తెలిపారు. ముందస్తు జాగ్రత్తగా 2,703 జనరేటర్లను కూడా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేశామని సీఎంకు తెలిపారు. సచివాలయాల వారీగా నిత్యావసర వస్తువులను కూడా సిద్ధం చేసుకున్నట్టు వివరించారు. అత్యవసర సమయంలో కమ్యూనికేషన్ కోసం పోలీసు విభాగం 81 టవర్లతో వైర్ లెస్ సిస్టంను ఏర్పాటు చేశామన్నారు. జేసీబీలు, యంత్ర పరికరాలను కూడా యాప్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్టు సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం పశువులకు కావాల్సిన గ్రాసం కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు. డ్రోన్ల ద్వారా ముంపు ప్రాంతాన్ని, చెట్లు, టవర్లు, హోర్డింగ్ లు పడిపోయిన ప్రాంతాలను గుర్తించి తక్షణం పునరుద్ధరణ



చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వర్ష ప్రభావంతో ఇప్పటి వరకూ 43 వేల హెక్టార్ల పంట నీట మునిగిందని అధికారులు తెలిపారు. కోనసీమ, ప్రకాశం, నంద్యాల, కడప, తూర్పుగోదావరి జిల్లాల్లో పంట నీటమునిగిందని సీఎంకు వివరించారు. అయితే పంట నష్టం వివరాలను రైతులు కూడా పంపేలా వ్యవసాయ శాఖ రూపొందించిన యాప్ లో మార్పు చేర్పులు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. తుఫాను కారణంగా రోడ్లపై చెట్లు, విద్యుత్ స్తంభాలు, రోడ్ల ధ్వంసం వంటివి జరిగితే ఊళ్ల మధ్య రాకపోకలకు ఇబ్బంది అవుతుందని... అలాంటి పరిస్థితి రాకుండా చూడాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, క్షేత్ర స్థాయి యంత్రాంగంతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నామని, అందరూ ఫీల్డులో ఉన్నారని మంత్రి నారా లోకేష్ సీఎంకు వివరించారు. ప్రస్తుతం రాయలసీమలో వర్షాలు లేనందున ఎగువ నుంచి వచ్చే కృష్ణా ప్రవాహాలను అక్కడి చెరువులు నింపే ప్రక్రియను చేపట్టాలని సీఎం జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. ఒక్క టీఎంసీ నీటిని కూడా కోల్పోకుండా నీటిని నింపే చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షకు మంత్రులు అనిత, నారాయణ, అనగాని సత్యప్రసాద్, సీఎస్ కె.విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## మొంథా తుఫాను తీవ్రతపై సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి సమీక్షిస్తున్న

### విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్



**మంగళగిరి అక్టోబర్ 28 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
- సమీక్షలో పాల్గొన్న హోంమంత్రి వంగలపూడి అనిత, ఇతర ఉన్నతాధికారులు
- పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి లోకేష్
- మొంథా తీవ్ర తుఫాను ప్రభావంతో పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయని వివరించిన అధికారులు
- ఏ ప్రాంతంలో మొంథా తుఫాను తీరం దాటుతుందో అధికారులను ఆరా తీసిన మంత్రి నారా లోకేష్

నిన్నటి నుంచి వివిధ జిల్లాల్లో కురిసిన వర్షపాతంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి లోకేష్
- ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించిన మంత్రి లోకేష్
తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో కూటమి నేతలు, కార్యకర్తలు అందుబాటులో ఉండి ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశం
తుఫాను ప్రభావంతో వివిధ పంటలకు వాటిల్లిన నష్టంపై అధికారులను ఆరా తీసిన మంత్రి నారా లోకేష్.
- మొంథా తుఫాను ప్రభావంతో కోనసీమలో ఉద్యానపంటలు దెబ్బతినే అవకాశం ఉందని మంత్రి నారా లోకేష్ కు వివరించిన అధికారులు..

## మొంత తుఫాను వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా..





**మచిలీపట్నం అక్టోబర్ 28: :( లక్ష్యం న్యూస్ )**
మొంత తుఫాను వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు
మంగళవారం ఉదయం మంత్రివర్యులు మచిలీపట్నం మండలంలోని సుల్తానగరం గోల్డ్ కన్వెన్షన్ హాల్ , 50 వ డివిజన్లోని నారాయణపురంలోనీ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. అక్కడ మోటార్లతో మురికి కాలువలోని నీటిని పక్కనున్న చెరువులోకి తోడే కార్యక్రమాన్ని మంత్రి పరిశీలించారు.
సుల్తానగరంలో మంత్రి మురుగునీటి వ్యవస్థను పరిశీలించారు. అనంతరం 50 వ డివిజన్ నారాయణపురంలోనీ వార్డు సచివాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్నీ అక్కడే పై భవనం లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని మంత్రి పరిశీలించారు. మంత్రి డివిజన్లోని వీధులన్నీ కాలినడకన వర్షపు నీటిలోనే తిరిగి అక్కడి ప్రజలతో మమేకమై వారు ఎలా ఉన్నారంటూ వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్లో మురికి కాలువలు వర్షపు నీటితో నిండిపోయి పొంగి రోడ్డుపైనా నిలిచిపోవడం మంత్రి గమనించారు.
ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ రహదారి ఎత్తు తగ్గడంతో వర్షపు నీరు ఇండ్లలోకి వస్తుందని, మోకాటి లోతులో నీరు ఉందని, పిల్లలు జ్వరాలు జబ్బులతో చాలా ఇబ్బంది పడుతున్నామని, కొందరు ఇల్లు మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి వెంటనే స్పందిస్తూ వారు ఎలాగున్నారు అని తెలుసుకోవడానికి తాను వచ్చానని అంటూ వారి ఇబ్బందులను తొలగించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.
నారాయణపురంలోనే సుందరయ్య భవన్లో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశామని, అక్కడ ప్రజలకు ఆహారము మంచినీరు తదితర సౌకర్యాలతో పాటు ఉచిత వైద్య శిబిరం కూడా ఏర్పాటు చేశామన్నారు. శిబిరాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మచిలీపట్నం నగరంలోని 40, 42, 50 డివిజన్లో, శివగంగ ప్రాంతంలో వర్షపు నీరు నిలిచి ప్రజలు కొంత ఇబ్బంది పడుతున్నారు.
వర్షపు నీటిని తోడేందుకు మోటార్లను ఏర్పాటు చేసి బయటకు దూరంగా మళ్ళిస్తున్నామన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మచిలీపట్నం నియోజకవర్గంలో 18 సహాయక శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. అందులో దక్షిణంలో 11, ఉత్తరంలో 7 సురక్షిత పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఇంకా అవసరమైతే అదనంగా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఆ కేంద్రాల్లో మంచినీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలతో పాటు వారికి కావలసిన మంచి ఆహారం అందిస్తున్నామన్నారు. అంతేకాకుండా ఉచితంగా వైద్య శిబిరాన్ని కూడా ఏర్పాటు చేశామని, జ్వరము, జలుబు, దగ్గు తదితర అవసరమైన మందులను అందుబాటులో ఉంచామన్నారు.
రెవిన్యూ, పోలీసు, మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉన్నారని ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనించుకుంటూ తగిన విధంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. నారాయణపురంలో సుందరయ్య భవన్ లోని వార్డు సచివాలయంలోనే పునరావాస సహాయక శిబిరాన్ని, వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు ఎవరైనా సరే ఇబ్బంది పడకుండా ఆ శిబిరంలో సురక్షితంగా ఉండి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా మునిసిపల్ కార్మికులతో ఎప్పటికప్పుడు పారిశుధ్యం ఏర్పాట్లు చేయిస్తున్నామన్నారు. ఇటీవల మురికి కాలువల్లో పూడికలు తీయడంతో పాటు ఆక్రమణలు కూడా తొలగించడం వలన వర్షపు నీటి పారుదల సాఫీగా జరుగుతుందన్నారు. ప్రస్తుతం 13 కోట్ల రూపాయలతో మురికినీటి వ్యవస్థను బాగుపరుస్తున్నామని మరో 60 కోట్ల రూపాయలు కూడా మురుగునీటి వ్యవస్థ మెరుగుపరిచేందుకు ఖర్చు చేస్తున్నామన్నారు. మచిలీపట్నం నగరంలో మురుగునీటి సమస్య లేకుండా శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రజారోగ్య శాఖ ద్వారా అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామన్నారుఈ పర్యటనలో మంత్రి వెంట మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, తహసిల్దారు మధుసూదన్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, స్థానిక నాయకులు ఇలియాస్ భాష, వెంకటస్వామి, వెంకన్న తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## నర్సాపురం లో ప.గో జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటన




**నర్సాపురం :( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
గొట్టిపాటి రవి కుమార్, విద్యుత్ శాఖ మంత్రి
తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే నాయకర్‌నాగిడిపాలెం, పాతపాడు, కాళీపట్నం పునరావాస కేంద్రాలను పరిశీలించిన మంత్రి గొట్టిపాటి తుఫాన్ సహాయక చర్యలను మంత్రి గొట్టిపాటికి వివరించిన కలెక్టర్, ఎస్పీ తుపాను ముప్పు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించిన మంత్రి గొట్టిపాటి తుపానుతో అధికారులు అంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి గొట్టిపాటి ఆదేశం అధికారులు సమన్వయంతో పని చేసి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలిప్రతీ పునరావాస కేంద్రంలో వైద్య శాఖ సిబ్బంది అందుబాటులో ఉండాలి పునరావాస కేంద్రాల్లో ప్రజలకు మంచి తాగునీరు, భోజనం ఏర్పాటు చేయాలిప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దు, అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుంది తుఫానును సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సిద్ధంగా ఉంది విపత్తు సమయాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడడమే ప్రభుత్వ లక్ష్యం

## బీసీ హాస్టల్ విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకుందాం

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ సవిత



**తాడేపల్లి/అమరావతి :( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
మొంథా తుఫాన్ నుంచి బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లో చదువుకునే విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకుందామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రివర్యులు ఎస్.సవిత ఆదేశించారు. తుఫాన్ తీవ్రంగా ఉండే ప్రాంతాల్లోని విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని స్పష్టంచేశారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, ఎంజేపీ స్కూల్ కార్యదర్శి మాధవీలతతో మంత్రి సవిత మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో బీసీ హాస్టళ్ల విద్యార్థుల రక్షణకు తీసుకున్న చర్యల గురించి జిల్లాల వారీగా మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు. పలువురు డీబీసీడబ్ల్యూవోలతోనూ మంత్రి స్వయంగా ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సవిత సవిత మాట్లాడుతూ, వార్డెన్లు, ఏబీసీడబ్ల్యూవోలు, ప్రిన్సిపాళ్లు 24 గంటలూ హాస్టళ్లలో ఉండడడంతో పాటు రాత్రి సమయంలో విద్యార్థులతో కలిసి నిద్రపోయేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న హాస్టళ్ల విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో విద్యార్థులకు కాచి చల్లార్చిన నీరు, తాజా ఆహారం మాత్రమే అందివ్వాలన్నారు. బయట ఆహారాలను హాస్టళ్లలోకి అనుమతించొద్దన్నారు. తుఫాన్ నేపథ్యంలో విద్యుత్ కోతలు ఉండే అవకాశముందని, ఇన్వర్టర్లను పొదుపుగా వాడుకోవాలని తెలిపారు. టార్చిలైట్లు, క్యాండిల్స్, అగ్గి పెట్టెలను పెద్ద మొత్తంలో ముందు జాగ్రత్తగా సమకూర్చుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ల ఆదేశాలను తూ.చ. తప్పకుండా పాటించాలన్నారు. విద్యార్థుల్లో అనారోగ్య లక్షణాలు కనిపిస్తే తక్షణమే సమీపంలో ఉన్న పీహెచ్సీ వైద్యులతో వైద్య సేవలందించాలన్నారు. హాస్టళ్ల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు బ్లీచింగ్ చేయాలని స్పష్టంచేశారు. మరుగుదొడ్లు, బాత్ రూమ్ లను శుభ్రం చేయాలన్నారు. దోమలు చొరబకుండా హాస్టళ్ల గదుల కిటికీల వద్ద మెస్ లు ఏర్పాటు చేయాలన్నారు. తుఫాన్ దృష్ట్యా హాస్టళ్లను, ఎంజేపీ స్కూళ్లను నిరంతరం పర్యవేక్షించాలని, ఎప్పటికప్పుడు వాటి స్థితిగతులు, విద్యార్థుల ఆరోగ్యంపై నివేదిక ఇవ్వాలని బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణను, ఎంజేపీ స్కూల్ కార్యదర్శి మాధవీలతను మంత్రి సవిత ఆదేశించారు. హాస్టళ్ల విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోవాలని, వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాలని స్పష్టంచేశారు. ఈ సమావేశంలో పలువురు బీసీ సంక్షేమ శాఖాధికారులు పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పార్థసారథి పర్యటన...



**నూజివీడు ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార మరియు పౌరసంబంధాలశాఖ మంత్రివర్యులు శ్రీ కొలుసు పార్థసారథి గారు మంగళవారం పర్యటించారు. ఏలూరుజిల్లా, నూజివీడు నియోజకవర్గంలోని ఆగిరిపల్లి మండలం, నెక్కలం గొల్లగూడెం, ఆగిరిపల్లి గ్రామాల్లో మంత్రి పార్థసారథి గారు అధికారులతో కలిసి పర్యటించారు. భారీ వర్షాల నేపథ్యంలో గండ్లు తెగిపోయిన చెరువుల వద్ద మంత్రి పర్యటించారు. అక్కడి పరిస్థితులపై మంత్రి అధికారులను అడిగి ఆరా తీశారు. తీసుకోవాల్సిన నష్టనివారణ చర్యలపై అధికారులు, స్థానిక ప్రజలతో చర్చించారు. మొంథా తుఫాను నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని ఆదేశించారు. గండ్లు తెగిపోయిన చెరువుల వద్ద తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. స్థానిక ప్రజలకు తుఫాను ప్రభావం ఏ విధంగా ఉండబోతుంది? ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఉండాలంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలి? అనే అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలంతా సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని, అధికారులు చెప్పే సూచనలు తూచ తప్పకుండా పాటించాలని కోరారు. తుఫాను తీరం దాటి, వాతావరణం అనుకూలించే వరకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తుఫాను నేపథ్యంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ప్రజలకు అందించాల్సిన సహాయ సహకారాలపై మంత్రి స్థానికులకు వివరించారు. పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు గండ్లు తెగిన చెరువుల వద్ద నిఘా పెట్టాలని, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
బుధవారం ,29-10-2025

# మొంథా తుపాను బీభత్సం.. వేపగుంటలో చెట్లు, స్తంభాలు నేలకొరిగి విద్యుత్ అంతరాయం

- విద్యుత్ సిబ్బంది అప్రమత్తం - వేగంగా పునరుద్ధరణ పనులు పూర్తి



**పెందుర్తి, లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 28::**
మొంథా తుఫాను ప్రభావంతో పెందుర్తి నియోజకవర్గంలోని వేపగుంట, అప్పల నరసింహ కాలనీ, రవి నగర్, నాయుడు తోట ప్రాంతాల్లో గాలివాన బీభత్సం సృష్టించింది. బలమైన ఈదురుగాలులతో చెట్లు నేలకొరిగి రహదారులు మూసుకుపోయాయి. పలుచోట్ల విద్యుత్ స్తంభాలు వంగిపడడంతో హై టెన్షన్ వైర్లు తెగిపోయాయి. దీంతో అనేక కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.విషయం తెలుసుకున్న వేపగుంట విద్యుత్ శాఖ ఏడీఈ ,ఏఈ సురేష్ వెంటనే సిబ్బందిని సంఘటనా స్థలాలకు పంపారు. విద్యుత్ లైన్‌మెన్లు బత్తిని వినోద్‌కుమార్, కంచిపాటి జగదీష్‌కుమార్, మోహన్, దుర్గా తదితరులు రాత్రివేళల్లోనే పరిస్థితిని అంచనా వేసి తక్షణమే మరమ్మతు పనులు చేపట్టారు.వేగంగా చర్యలు తీసుకోవడంతో విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడింది. ప్రమాదం సంభవించకుండా విద్యుత్ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించడం స్థానికులు అభినందించారు.స్థానిక ప్రజలు అధికారులు, సిబ్బంది తక్షణ స్పందనకు కృతజ్ఞతలు తెలిపారు.

# 8 కుటుంబాలను పునరావాస కేంద్రానికి తరలించిన నాదెండ్ల ఎంఆర్ఓ



**నాదెండ్ల అక్టోబర్ 28 లక్ష్యం న్యూస్**
మండల పరిధిలోనిఅమీన్ సాహెబ్ పాలెం గ్రామస్థులు కేంద్రీయ విశ్వవిద్యాలయం వెనుక కుప్పగంజి వాగు పక్కన నివాసంఉంటున్న 8 కుటుంబాలను తహసిల్దార్ కుటుంబరావు, వి ఆర్ ఓ సహాయంతో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగ పూర్ణ చంద్ర రావు, రెవిన్యూ సిబ్బంది ముందస్తుగా గ్రామంలోని పునరావాస కేంద్రానికి తరలించడం జరిగింది.

# తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు:: కె.కె. రాజు



**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి, అక్టోబర్ 28::**
విశాఖపట్నం జిల్లాలో మొంథా తుఫాన్ ప్రభావిత పలు ప్రాంతాలను వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కె.కె. రాజు స్వయంగా పర్యటించారు. తుఫాను కారణంగా చోటుచేసుకున్న నష్టాన్ని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.విశాఖ పట్నం తూర్పు నియోజకవర్గం: 18వ వార్డు, అప్పుగర్, పిస్సార్ మెన్ కాలనీ ప్రాంతాల్లో భారీ వర్షాల కారణంగా ఇళ్లలో స్లాబ్ పెచ్చులు రాలిపోయాయి. 12వ వార్డు %-% ఆరిలోవ, కొండవాలు ప్రాంతం, బాలాజీ నగర్ ప్రాంతాల్లో రిటైనింగ్ వాల్ కూలిపోవడంతో మెట్ల మార్గం దెబ్బతిన్నది. విశాఖ పట్నం ఉత్తర నియోజకవర్గం : 46వ వార్డు, కస్తూరినగర్, కొండవాలు ప్రాంతంలో మట్టిచరియలు విరిగి ఇంటిలోకి మట్టి చేరింది.48వ వార్డు, న్యూ శ్రీనివాసనగర్, కొండవాలు ప్రాంతంలో భారీ చెట్టు విరిగి ఒక ఇంటిపై పడిపోయింది.ఈ సందర్భంగా కె.కె.రాజు ప్రజలను పరామర్శించి, ప్రభుత్వం తక్షణ సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, రాష్ట్ర అనుబంధ విభాగం అధ్యక్షులు పేర్ల విజయ చంద్ర , జిల్లా అనుబంధ విభాగం అధ్యక్షులు సేనాపతి అప్పారావు, బొండా ఉమా మహేష్, మాజీ చైర్మన్ అల్లంపాలీ రాజబాబు , వార్డు అధ్యక్షులు బలిరెడ్డి గోవింద్, ఉమ్మడి కళ్యాణ్, మొల్లి హేమంత్, రాష్ట్ర అనుబంధ విభాగం ప్రధాన పులగం శ్రీనివాస్ రెడ్డి , సీనియర్ నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొంథ తుఫాన్ నేపథ్యంలో పునరావాస కేంద్రాలను సందర్శించిన పోలీసు అధికారులు



**అనకాపల్లి, లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 28:**
అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ ఆదేశాల మేరకు కొత్తకోట సీఐ జి.కోటేశ్వరరావు , రోలుగుంట ఎస్సై పి.రామకృష్ణరావు , శరభవరం గ్రామంలోని తుఫాన్ పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. ఈ పునరావాస కేంద్రంలో లోవడింగి, పెద్దగరువు, పెతురుగెడ్డ, నీలబండ గ్రామాల ప్రజలు నివసిస్తున్నారు. అధికారులు అక్కడ ప్రజలతో మాట్లాడి, వారికి అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజల భద్రత కోసం సిబ్బందిని నియమించి, పిల్లలకు తినుబండారాలు పంపిణీ చేశారు. అదనంగా, ప్రజల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించేందుకు వైద్య శిబిరాన్ని కూడా ఏర్పాటు చేశారు.మొత్తం 135 మంది ప్రజలు ఈ పునరావాస కేంద్రంలో తాత్కాలికంగా ఉండగా, వారికి అవసరమైన అన్ని సహాయాలను పోలీసులు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అందజేస్తున్నారు.

# మొందా తుఫాన్ కారణంగా పాఠశాలలకు కాలేజీలకు సెలవు ప్రకటించిన కలెక్టర్



**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 28**
తుఫాన్ కారణంగా బుధవారం పాఠశాలలకు కాలేజీలకు జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ సెలవు ప్రకటించారు తుఫాను తీరం దాటుతుండడం వలన ఎక్కువగా ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తుందని అందువలన పిల్లలు ఎవరు బయటకు రావద్దని సెలవు ప్రకటించారు

# మంగళగిరి పట్టణంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

## - మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన నాయకులు

**మంగళగిరి అక్టోబర్ 28 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను టీడీపీ నాయకులు మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. 10వ వార్డుకు చెందిన బొబ్బా వీరాంజనేయులకు రూ. 3 లక్షల 53 వేలు, బాపణయ్యనగర్‌కు చెందిన పిల్లి ప్రమీలకు రూ. లక్షా 20 వేలు, వీవర్స్‌కాలనీకి చెందిన చిన్నం అనురాధకు రూ. 25,000 వేలు, టిప్పర్లబజార్‌కు చెందిన షేక్ సుభానికి రూ. 23,000 వేలు, షేక్ రియాజ్‌కు రూ. 25,166 వేలు, ద్వారకానగర్‌కు చెందిన కొడూరు వాణికి రూ. 30,028 వేలు, కుప్పురావుకాలనీకి చెందిన గొర్రె అయ్యప్ప నరసింహాస్వామికి రూ. 20,000 వేలు, శ్రీలక్ష్మినరసింహాస్వామికాలనీకి చెందిన ఉడతా సీతారావమ్మకు రూ. 28,400 వేలు, ఇస్లాంపేటకు చెందిన పఠాన్ మహబున్నిసాకు రూ. 26,084 వేలు, మార్కెండేయకాలనీకి చెందిన మునగాల అలివేలుకు రూ. 30,546 వేలు, ఎస్ఎమ్ పురంకు చెందిన బట్టు శశికళకు రూ. 25,656 వేలు, గండాలయ్యపేటకు చెందిన చింతల శివకుమారికి రూ. 52,414 వేల విలువైన చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలిచి, తక్షణ సాయం అందిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపించడం, అవసరమైన వారికి సహాయం అందించడం కూటమి ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షురాలు వాసా పద్మావతి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, సీనియర్ నాయకులు వంగర పెద లక్ష్మయ్య, గుంటూరు జిల్లా మైనార్టీ సెల్ సెక్రెటరీ ఫిరోజ్ (ఖాదరవలి), శివాలయం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ జంజనం వెంకట సుబ్బారావు, 3 వ వార్డు అధ్యక్షులు యుద్ధం అప్పారావు, 10వ వార్డు అధ్యక్షులు గంజి మల్లేశ్వరరావు, 22వ వార్డు అధ్యక్షులు కాసిన కొండలరావు, 13వ వార్డు అధ్యక్షుడు షేక్ అమీర్, 28వ వార్డు అధ్యక్షులు తురకా వీర శేఖర్, 19 వార్డు ఉపాధ్యక్షులు దామర్ల బిక్షారావు, 3వ వార్డు ఉపాధ్యక్షులు పప్పు శంకర్, 19వ వార్డు ప్రధాన కార్యదర్శి తాడిచర్ల వీరన్న, 28 వ వార్డు ప్రధాన కార్యదర్శి తోట కరుణ్ కుమార్, 22వ వార్డు ప్రధాన కార్యదర్శి బలభద్ర రమేష్, 13వ వార్డు ప్రధాన కార్యదర్శి షేక్ అన్వర్ భాష,16వ వార్డు ప్రధాన కార్యదర్శి బిట్రా శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు పేరం ఏడుకొండలు, మంగళగిరి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు వంగర హనుమాన్, మంగళగిరి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు దిడ్ల సత్యానందం, నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి తిరువీదుల సతీష్, పట్టణ తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు సింహాద్రి బేబీ రాణి, మంగళగిరి పట్టణ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ సమీరా, మంగళగిరి పట్టణ యువత ఉపాధ్యక్షుడు అనురాగ్, పట్టణ తెలుగు యువత కార్యదర్శి వడిశా నరేష్, నాయకులు జుట్రు ఏడుకొండలు, తాడికొండ నాగరాజు, చేరుపల్లి లక్ష్మి, తోట



కరుణ్ కుమార్, కోలా శ్రీనివాసరావు, వరద సూర్యనారాయణ, నీలం రాము, దొడ్డి శ్రీను, బేతాళ కాంతారావు, జిలాని, పి మణికంఠ, పి తిరుపతయ్య, రాయపాటి విజయ్ కుమార్, నక్కా బాలకోటి, పఠాన్, గాజుల వెంకటరమణ, రియాజ్ ఖాన్, జొన్నాదుల శంకర్, అవ్వారు మహేష్, బల్లా శ్రీనివాసరావు, ఉద్దంటి శ్రీనివాసరావు, అలుగూరి రాజశేఖర్, జొన్నాదుల మల్లేశ్వరరావు, తిరుమల శెట్టి హనుమంతరావు, కొడాలి కామేశ్వరరావు, ఉడతా శ్రీనివాసరావు, వంగర రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు వేల పరిహారం ,బస్తా బియ్యం ఇస్తున్నారంటూ ప్రచారం: స్తంభాలగరువుపునరావాస కేంద్రం వద్ద ఎమ్మెల్యే మాధవిని చుట్టుముట్టిన బాధితులు



**గుంటూరు అక్టోబర్ 28 లక్ష్యం ప్రతినిది**
డబ్బులు బియ్యం ఇప్పించాలంటూ 36వ డివిజన్ కి చెందిన పునరావాస బాధితులు గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవిని చుట్టుముట్టారు.అయితే తుఫాన్ కారణంగా పూర్తిగా నిరాశ్రయులు అయినవారికే బియ్యం 3000 డబ్బులు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.మొంథా తుఫాన్ ఎఫెక్ట్ గుంటూరు నగరానికి పెద్దగా లేకపోవడంతో ఈ పరిహారం వర్తించదని చెప్పారు. ఇలాంటి వదంతులు నమ్మొద్దని సూచించారు.గుంటూరు నగరపాలక సంస్థకు చెందిన సీఎంహెచ్వో వ్యాఖ్యలను వక్రీకరించారని ఎమ్మెల్యే వివరించారు.

# జనసైనికుడికి జనసేన నేత అండ...

## న్యాయవాది బత్తుల బాబురావు వ్యక్తిగతంగా 5 వేల ఆర్థిక సాయం, భరోసా



**మాచర్ల: (లక్ష్యం నూస్)**
ఆపదలో ఉన్న జనసేన సైనికుడి కుటుంబానికి ప్రముఖ న్యాయవాది, జనసేన నాయకులు బత్తుల బాబురావు అండగా నిలిచారు. అనారోగ్యంతో బాధపడుతున్న జనసేన సైనికుడు మాచర్ల పట్టణంలోని వీరభద్ర స్వామి దేవాలయం సమీపంలో మోడేపల్లి సంతోష్ కుటుంబాన్ని మంగళవారం ఆయన పరామర్శించారు. పార్టీ సిద్ధాంతాలను అనుసరించి, తక్షణ సాయంగా ఆయన తనవంతుగా రూ 5,000 నగదుతో పాటు పండ్లు, మందులను అందజేశారు.ఈ సందర్భంగా బత్తుల బాబురావు కుటుంబ సభ్యులకు భరోసా ఇస్తూ మాట్లాడారు. “జనసేన పార్టీ కేవలం ఒక రాజకీయ శక్తి మాత్రమే కాదు, ఇది ఒక కుటుంబం. ఈ కుటుంబంలోని ప్రతి జన సైనికుడు మాకు ఎంతో విలువైనవాడు. పార్టీ ఆశయాల కోసం నిరంతరం శ్రమించిన మన సోదరుడు మోడేపల్లి సంతోష్ కుటుంబానికి కలిగిన కష్టాన్ని పార్టీ తన కష్టంగా భావించింది,” అని పేర్కొన్నారు.
హామీ ఇస్తున్నాను: ప్రముఖ న్యాయవాది బత్తుల బాబురావు “ఈ కష్ట సమయంలో మేము కేవలం సానుభూతి చెప్పి వెళ్లడం లేదు. ప్రముఖ న్యాయవాదిగా, జనసేన నాయకునిగా నేను మీకు హామీ ఇస్తున్నాను, ఈ కుటుంబానికి జనసేన పార్టీ పూర్తి స్థాయిలో అండగా నిలబడుతుంది,” అని స్పష్టం చేశారు. నాయకులు పవన్ కళ్యాణ్ ఆశయం మేరకు జనసైనికులు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి తోడుగా ఉండటమే నిజమైన రాజకీయ లక్షణమని తెలిపారు.ఈ కుటుంబానికి చట్టపరమైన సాయం, ఆర్థిక సాయం, భవిష్యత్తులో వారికి అవసరమైన ఇతర తోడ్పాటు అందించడానికి పార్టీ కట్టుబడి ఉందని బత్తుల బాబురావు హామీ ఇచ్చారు. నిస్వార్థంగా పనిచేసిన సైనికుడి కృషిని పార్టీ ఎన్నటికీ మరువదని,



సంతోష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొమెర అమరయ్య, చరక బాలయ్య, ఉప్పుతోళ్ల ప్రసాదు, కొమెర శ్రీను, బత్తుల శివ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కులగణనకు సిద్ధపడ్డ చంద్రబాబుకు ధన్యవాదాలు కేశన శంకర్ రావు

**మంగళగిరి అక్టోబర్ 28( లక్ష్యం న్యూస్)**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నవంబర్-7 నుండి సమగ్ర కులగణన నిర్వహణకు సిద్ధపడడాన్ని బీసీ సమాజం హర్షిస్తుందని, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. గత 30 ఏళ్ల బిసి సంఘాల పోరాట ఫలితంగా, జాతీయస్థాయిలో ఈసారి జరిపే జనగణనతో పాటు సమగ్ర కుల గణనకు మోడీ ఎన్డీఏ సర్కారు ముందుకు రావడాన్ని,బీసీలు ఒక చారిత్రాత్మక విజయంగా భావిస్తున్నామన్నారు. అలాగే ఈరోజు రాష్ట్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కూడా అదే బాటలో కులగణనకు ముందుకు రావడం సంతోషదాయకమన్నారు. రాష్ట్రంలోని ఏపీ కులాల జనాభా ఎంతెంత ఉందో తెలియకుండా, ఎవరికని-ఎంతెంత రిజర్వేషన్లు కేటాయించాలో అర్థం కాదన్నారు. అందుకే అన్ని కులాల జనగణన తెలియడం ద్వారానే ఏపీ సామాజిక వర్గాలకు ఎంతెంత రిజర్వేషన్లు కేటాయించాలో నిర్ధారించుకోవచ్చన్నారు. గతంలో సుప్రీం కోర్టు మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించ కూడదంటూనే, ఆయా సామాజిక వర్గాల జనాభా ఎంతెంత ఉందో సరైన



ఎంపరికల్ డేటా ఉంటే ఆ మేరకు రిజర్వేషన్లు పెంచుకోవచ్చని వెసులుబాటు కల్పించిందన్నారు. అందుకు ముందుగా సుప్రీం 50 శాతం పరిమితిని ఎత్తి వేసేలా చట్టం చేయబడాలన్నారు. అలాగే నిర్దిష్ట ప్రణాళికాబద్ధంగా-శాస్త్రీయ పద్ధతిలో సమగ్ర కులగణనను నిర్వహించి.భవిష్యత్తులో బీసీలకు కేటాయించే రిజర్వేషన్లను ఏ బి సి డి లు గా వర్గీకరించి,అన్ని కులాలకు సమన్యాయం జరిగేలా, న్యాయ-రాజ్యాంగ పర అడ్డంకులు రాకుండా చూడాల్సి ఉందన్నారు. డెడికేటెడ్ కమిషన్ ద్వారా ఖచ్చితమైన బీసీల సమగ్ర కుల జనాభా ఎంపరికల్ డేటాను పారదర్శకంగా రూపొందించి, ప్రజలందరికీ అందుబాటులో ఉంచాలన్నారు.బీసీ సంఘాలు కోరుతున్నట్లు జనాభా దామాషా మేరకు ఓ బి సి రిజర్వేషన్లను ఏబి సి డి లుగా వర్గీకరించి అమలు జరపాలన్నా,రాష్ట్ర ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వ ఎన్నికల వాగ్దానమైన 34 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థలలో కేటాయించాలన్నా, ముందుగా చట్టబద్ధ సమగ్ర కులగణన జరగాలన్నారు. సుప్రీం 50 శాతం పరిమితిని అధిగమించేందుకు పార్లమెంటుచే రాజ్యాంగ సవరణ చేయించి, షెడ్యూల్ -9 లో పెట్టించాలన్నారు. రాష్ట్రంలో ఉన్నది కూడా కేంద్రంలో వలెనే డబుల్ ఇంజన్ కూటమి ప్రభుత్వమే కాబట్టి,ఆ మేరకు కేంద్ర బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి,ఏ విధమైన న్యాయ-రాజ్యాంగపర అడ్డంకులు రాకుండా ఓబీసీలకు సామాజిక న్యాయం అందించాలన్నారు. ఆ విధంగా చంద్రబాబు ప్రభుత్వం గట్టిగా కృషి చేసి,స్థానిక సంస్థలలో జనాభా దామాషా మేరకు ఓబీసీలకు రిజర్వేషన్లను వర్గీకరించి, చట్టబద్ధంగా అమలు చేస్తుందని శంకరరావు ఆశాభావం వ్యక్తం చేశారు.

# పశ్చిమ లోని పునరావాస కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవి



**గుంటూరు అక్టోబర్ 28 లక్ష్యం ప్రతినిధి:**భారీ తుఫాన్ నేపథ్యంలో నగరపాలక సంస్థ యంత్రాంగం అప్రమత్తమైంది. ఎటువంటి ప్రాణ ,ఆస్తి నష్టం వాటిల్లకుండా అన్ని సహాయక చర్యలను తీసుకుంది. ముఖ్యంగా నగర శివారులలోని లోతట్టు ప్రాంత కాలనీల ప్రజలకు, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్యాచరణ సిద్ధం చేసింది. అందులో భాగంగా ఇంటి ఆవరణల చుట్టూ నీరు చేరి, నిలువ నీడలేని పేదలకు పునరావాసం కల్పించేందుకు, మిర్చి యార్డు వద్ద ,అలాగే చెన్నయ్య మిషన్ వద్ద, స్తంభాల గారుఉ మున్సిపల్ హై స్కూల్ వద్ద పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసింది. అక్కడికి వందల సంఖ్యలో బాధిత కుటుంబాలను తరలించి ,బస ఏర్పాట్లు చేసింది. అలాగే ఆహారం, త్రాగునీరు, వైద్య సౌకర్యాలను కల్పించింది .ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మాధవి మంగళవారం మిర్చి యార్డులోని పునరావాస కేంద్రాన్ని, స్తంభాలుగరువులోని పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు.అక్కడ అందుతున్న ఆహారం, త్రాగునీరు నాణ్యతను ఆరా తీశారు. అలాగే వైద్య సేవలను అడిగి తెలుసుకుని సంతృప్తి చెందారు. ఈ సందర్భంగా మీడియాతో మాధవి మాట్లాడారు. భారీ తుఫాన్ నేపథ్యంలో శివారు ప్రాంత ప్రజలకు ఎటువంటి ప్రమాదకర పరిస్థితులు తలెత్తకుండా, వారికి పునరావాస సౌకర్యం కల్పించి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అలాగే ఇతరత్రా సమస్యలు ఏవైనా పునరావాస కేంద్రంలో ఎదురైతే, బాధితులు తమకు సమాచారం అందిస్తే, పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. కంకర్ గుంట ఆర్ యు బి వద్ద నీరు నిలిచి, ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా మరిన్ని చర్యలు తీసుకునేలా, నగరపాలక సంస్థ అధికార యంత్రంగాన్ని అప్రమత్తం చేస్తామని, ఎమ్మెల్యే మాధవి ప్రకటించారు. ప్రజలు ఇళ్ల వద్ద నుండి బయటకు రావద్దని సూచించారు. కాచి వడబోసిన నీటిని మాత్రమే తాగాలన్నారు. ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తుఫాన్ ముప్పుని ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు అప్రమత్తంగా ఉన్నాయని మాధవి వివరించారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
బుధవారం ,29-10-2025

# జిల్లాలో92 పునరావాస కేంద్రాలపర్పాటు



**గుంటూరు, అక్టోబరు 28లక్ష్యం ప్రతినిధి**

మొంథా తుఫాను దృష్ట్యా జిల్లా యంత్రాంగం 92 పునరావాస కేంద్రాలను ఇప్పటి వరకు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ఆన్సర్ రియా తెలిపారు .మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల నాటికి 9000మందిని తరలించడం జరిగిందన్నారు. ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని ఊహిస్తే తక్షణం పునరావాస కేంద్రాలకు తరలించాలంటూ జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. మొంథా తుఫాన్ తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలు ఉన్నాయని, ఈ తరుణంలో ఎటువంటి సంఘటనలకు తావులేకుండా పునరావాస కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పూరి గుడిసెలు, తాత్కాలిక గుడారాలు, శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఎవరు ఉండరాదని స్పష్టం చేశారు. పిడుగులు పడే అవకాశం ఉండటంతో బహిరంగ ప్రదేశాల్లో, నీటి వనరులు వద్ద, శిథిల భవనాలు వద్ద ప్రజలు ఉండవద్దని పిలుపునిచ్చారు. అత్యవసరమైతే మినహా బయటకు రావద్దని కోరడం జరిగింది. ఈ మేరకు అధికారులు మరింత అప్రమత్తమై మంగళవారం ఉదయం నాటికి పునరావాస కేంద్రాలకు తరలించారు. జిల్లాలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం, పశు నష్టం జరగకూడదని జిల్లా యంత్రాంగం పూర్తి సన్నద్ధతతో ఉందన్నారు.మండల ప్రత్యేక అధికారులు మండలాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అచ్చట పరిస్థితులను పూర్తి పర్యవేక్షణ చేయాలన్నారు. ఎటువంటి ప్రమాదాలకు, సంఘటనలకు తావు లేకుండాఅన్నిచర్యలుచేపట్టాలన్నారు. పరిస్థితుల అనుకూలంగా లేనప్పుడు వెంటనే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం జరుగుతోందిఅన్నారు. పునరావాస కేంద్రాలలో ఆహార పానీయాలు, వసతులను ఏర్పాటు చేశారన్నారు. దుప్పట్లను పలుచోట్ల పంపిణీ చేయడం జరిగిందిఅని కలెక్టర్ అన్సార్ రి యవివరించారు. మంగళవారం జిల్లాలోని పలు పునరావాస కేంద్రాలను పరిశీలించి బాధితులను పరామర్శించారు వారికి అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.జిల్లా యంత్రాంగం బాసటగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

# నగరంలో తుఫాన్ సహాయక చర్యలను పర్యవేక్షించిన కలెక్టర్ ,కమిషనర్ ,మేయర్

**గుంటూరు అక్టోబర్ 28 లక్ష్యం ప్రతినిధి** .భారీ తుఫాను తో ప్రజలు ఎవరు భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఆన్సరీ య,కమిషనర్ శ్రీనివాసులు, మేయర్ రవీంద్ర భరోసా ఇచ్చారు. మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని, సుమారు ఐదు, ఆరు పునరావాస కేంద్రాలను పరిశీలించారు. ముఖ్యంగా స్తంభాలు గరువులోని పునరావాస కేంద్రాన్ని, బుడంపాడు లోని పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు. పునరావాస కేంద్రంలో బాధితులకు అందుతున్న ఆహారం, త్రాగునీరు, వైద్య సాయం వంటి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, తుఫాను ముప్పు తొలగిపోయే వరకు అధికార యంత్రాంగంఅండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నగర పరిధిలో సుమారు 73 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, సుమారు 1200 మందికి బస ఏర్పాటు చేసినట్లు కలెక్టర్, మేయర్, కమిషనర్ వెల్లడించారు .అలాగే తుఫాను ఉధృతి పెరిగితే మరింతమంది లోతట్టు ప్రాంత ప్రజలకు పునరావాస కేంద్రాల్లో బస కల్పిస్తామని వెల్లడించారు .బాధితులను గుర్తించి పునరావాస కేంద్రాలకు తీసుకురావాలని సచివాలయ కార్యదర్శులకు, కార్పొరేషన్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. విద్యుత్కు అంతరాయం లేకుండా జనరేటర్లు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే త్రాగునీటి సరఫరాకుఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలోని బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు ,ఫుటుపాతులు వద్ద, కాలువ గట్ల మీద ,బ్రిడ్జిల వద్ద, శిజీలమైపోయిన ఇళ్లవద్ద, పూరి పాకల వద్ద నివసించే వారందరినీ, పునరావాస కేంద్రాలకు చేర్చాలని కలెక్టర్ అన్సారియా, కమిషనర్ పులిశ్రీనివాసులు ,మేయర్ రవీంద్ర అధికారులను ఆదేశించారు .తుఫాను ముప్పును



ఎదుర్కొనేందుకు సర్వసన్నద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావద్దని సూచించారు. నిత్యావసర సరుకులు ,ఔషధాలు దగ్గర ఉంచుకోవాలని కోరారు

# మొంథా తుఫాను నేపథ్యంలో వరి పంటలో రైతులు పలు జాగ్రత్తలు పాటించాలి.

**కర్లపాలెం అక్టోబర్28 లక్ష్యం న్యూస్.**

బాపట్ల జిల్లాలో మొంథా తుఫాన్ వల్ల ఈదురు గాలులతో కూడిన అధిక వర్షాల హెచ్చరికల నేపథ్యంలో వరి పంటకు జరిగే నష్ట తీవ్రతను తగ్గించుకోవడానికి రైతులు పలు జాగ్రత్తలు పాటించాలని ఏరువాక కేంద్రం సమన్వయాధికారి డాక్టర్ కె అచ్యుత రాజు అన్నారు. ఈ సందర్భంగా కర్లపాలెం లో మంగళవారం ఏరువాక కేంద్రం సమన్వయాధికారి డాక్టర్ కె అచ్యుత రాజు విద్యార్థుల తో కలిసి మంథా తుఫాన్ పై రైతులకు పలు సూచనలు చేశారు . ఆయన మాట్లాడుతూ జిల్లాలో వరి పంట పూత దశ, పాలు పోసుకునే దశ మరియు కోత దశలలో ఉన్నందున వీలైనంత వరకు పొలం నుండి వర్షపు నీటిని ఎప్పటికప్పుడు అవకాశాన్ని బట్టి బయటకు పంపాలన్నారు.పూత దశకు ముందు ఉన్న పొలంలో వర్షం తగ్గిన తరవాత ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటే ఎండాకు తెగులు,మానిపండు తెగులు,మాగుడు తెగులు,ఆకుముడత, దోమపోటు పెరిగే అవకాశం ఉందన్నారు.పూత దశ బిపిటి 5204,ఎం టి యూ 1061,ఎం టి యూ 1318,ఎం టి యూ 1262 నిలబడి ఉన్న పొలం లో తాలు గింజలు ఏర్పడే అవకాశం ఉందన్నారు .పూత దశకు ముందు నుండి పూత దశలో తెగుళ్ల నివారణ కు రైతులు చేను యొక్క పరిస్థితిని బట్టి పురుగు మరియు తెగుళ్ల ఉధృతిని బట్టి సరిఅయిన సస్య రక్షణ చేపట్టుకోవాలన్నారు.బ్యాక్టీరియా ఎండాకు తెగులు కనిపిస్తే ప్లాంటోమైసిన్ 1 మి.లీ/లీటరు ం కొసైడ్ (కాపర్ హైడ్రాక్సయిడ్) 2 గ్రా/లీటరు నీటికి కలిపిపిచికారీ చేయాలన్నారు.నీరు తగ్గిన తరువాత హెక్సాకోనాజోల్ 400 మి.లీ/ ఎకరాకు లేదా ప్రోపికోనాజోల్ 200 మి.లీ / ఎకరాకు పిచికారీ చేయడం ద్వారా మాగుడు తెగులు వ్యాప్తి తగ్గుతుంది,మానిపండు తెగులు వ్యాప్తి నివారించడానికి ఎకరాకు 200 మి.లీ. ప్రోపికోనాజోల్ పిచికారీ చేయాలి,ఆకుముడత పురుగు నివారణకు ఎకరాకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 400గ్రా. లేదా క్లోరాన్ట్రిప్రోల్ 60 మి.లీ 200 లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని,దోమపోటు, మాగుడు తెగులు మరియు మానిపండు నివారణకు ఎకరానికి ప్రోపికోనజోల్ 200 మి.లీ ంపైమెట్రోజాన్ 120 గ్రా లేదా ప్రోపికోనజోల్ 200 మి.లీ ం 96 మి.లీ ట్రైఫ్లుయెజో పైరం 10 ఎస్ సి పిచికారీ చేసుకోవాలి.తక్కువ సమయంలో, ఎక్కువ విస్తీర్ణంలో పిచికారీకి అందుబాటులో ఉన్న డ్రోన్ లను ఉపయోగించుకోవాలన్నారు.కార్యక్రమంలో విద్యార్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న సమన్వయాధికారి డాక్టర్ అచ్యుత రాజు.

# కాలువల పరివాహ ప్రాంతాల్లో నివాసముండే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి:

## కలెక్టర్ వినోద్ కుమార్



**బాపట్ల అక్టోబర్28 (లక్ష్యం న్యూస్)**

పంట కాల్వల పరివాహక ప్రాంతాల్లో నివాసముండే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. బాపట్లలోని నల్లమడ(నాగరాజు కాల్వ), తూర్పు తుంగభద్ర కాల్వలు, పరివాహక ప్రాంతాలను దక్షిణ కోస్తాంధ్ర ప్రత్యేక అధికారి ఆర్. పి. సిసోడియా,జిల్లా ప్రత్యేక అధికారి వేణుగోపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కలిసి మంగళవారం పరిశీలించారు.మొంథా తుపాను ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున పంట కాల్వలకు భారీగా వరద నీరు వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ చెప్పారు. నీటి ప్రవాహంతో పరివాహక ప్రాంతాలలో నివాసముంటున్న గృహాలలోకి వరద నీరు రాకముందే సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. అత్యంత వేగంగా వారిని తరలించడం ద్వారా పొంచిఉన్న ప్రమాదాన్ని ముందస్తుగా అరికట్టవచ్చన్నారు. నల్లమడ కాల్వలో ప్రస్తుతం 12 వేల క్యూసెక్కుల వరద నీరు సముద్రంలోకి చేరుతుందన్నారు. ఈ ప్రవాహం మరింత పెరగనుందన్నారు. ఆ కాల్వ గట్లు బలహీనంగా ఉన్న జిల్లెలమూడి గ్రామం, జమ్ములపాలెంలోని వెస్ట్ సైడ్ డ్రైన్, హైదరిపేటలోని నల్లమడ కాల్వలను పరిశీలించారు. కర్లపాలెంలోని ఈస్ట్ తుంగభద్ర కాల్వ పరివాహక ప్రాంతాలను పరిశీలించారు. ఆవాస ప్రాంతాలలో ప్రజలను తరలించడానికి వాహనాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగడానికి వీలు లేదన్నారు. ప్రజలు సురక్షితంగా ఉండడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఆయన వెంట జలవనరుల శాఖ అధికారి అబూతలీమ్, ఉపకార్య నిర్వాహక ఇంజినీర్ ఇంకొల్లు ధనలక్ష్మి, జేఈ సునీత, తదితరులు ఉన్నారు.

# అమ్మవారి నగలను దొంగిలించిన ముద్దాయి అరెస్టు




**తెనాలి అక్టోబరు28(లక్ష్యంన్యూస్)**

తెనాలి నియోజకవర్గం కొల్లిపర మండలం హనుమాన్ పాలెం గ్రామంలో శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానంలో అమ్మవారి నగలు దొంగిలించిన ముద్దాయిని కొల్లిపర పోలీసులు అరెస్ట్ చేశారు.దొంగిలించిన నగలను ముద్దాయి నుండి పోలీసులు రికవరీ చేశారు. కొల్లిపర మండలం హనుమాన్ పాలెం గ్రామానికి చెందిన పూజారి పన్నాల దుర్గ జయరాం అలియాస్ జయరామ్ శర్మ గత రెండున్నర సంవత్సరాలుగా హనుమాన్ పాలెం గ్రామంలోని శ్రీ కాశీ అన్న అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానంలో పూజారిగా పనిచేస్తున్నాడు.అయితే విలాసవంతమైన జీవితం గడపాలన్న కోరికతో ఎలాగైనా డబ్బులు సంపాదించాలని దురుద్దేశంతో 10 నెలల క్రితం అమ్మవారికి అలంకరించిన బంగారు వడ్డాణం, బంగారపు రాళ్ల గాజులు, బంగారపు రాళ్ల పోగులు, అరవంకి, నల్లపూసల గొలుసు, బంగారపు తాడు, సూత్రాలు పెద్దవి, చిన్నవి, బంగారు గొలుసుతో ఉన్న బంగారపు పాపిడి బిళ్ళ కాసులపేరు, మ్యాటీలు ఒక జత, బొట్టు బిళ్ళ ముక్కెర వంటివి దొంగిలించి వాటి స్థానంలో నకిలీ వస్తువులు తయారు చేయించి వాటిని అమ్మవారికి అలంకరించి అసలు నగలను దొంగతనంగా తీసుకువెళ్లినట్లు సీఐఆర్.ఉమేష్ తెలిపారు.అమ్మవారికి అలంకరించిన బంగారు వస్తువులను ఒక్కొక్కటిగా తీసుకుని వెళ్లి వాటి స్థానంలో నకిలీ వస్తువులు తయారు చేయించి గ్రామస్థులకు అనుమానం రాకుండా వాటిని అమ్మవారికి అలంకరించడం జరిగిందని సీఐ చెప్పారు. ఈ నేపథ్యంలో అమ్మవారి నగలు పోయాయన్న ఫిర్యాదుతో దర్యాప్తు చేసిన కొల్లిపర పోలీసులు చాకచక్యంగా. పూజారి పన్నాల దుర్గ జయరాం అలియాస్ జయరామ్ శర్మను అరెస్ట్ చేసి అసలైన బంగారపు నగలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ ఉమేష్ తెలియజేశారు. ఈ సమావేశంలో ఎస్సై .ఆనంద్, ఏఎస్ఐ. పోతురాజు, కొల్లిపర హెడ్ కానిస్టేబుల్ రామకోటేశ్వరరావు, శివరామకృష్ణ లు ఉన్నారు.

# సగిలేరు వాగు పరివాహక ముంపు ప్రాంతాల్లో

## గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పర్యటన



**గిద్దలూరు అక్టోబర్28 (లక్ష్యం న్యూస్)**

ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం గిద్దలూరు లోని సగిలేరు వాగు పరివాహక ముంపు ప్రాంతాల్లో గిద్దలూరు శాసనసభ్యుడు అశోక్ రెడ్డి మరియు మున్సిపల్ కమిషనర్ రమణ బాబు మరియు రెవిన్యూ పోలీస్ అధికారులు పాల్గొన్నారు...

# 26 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు చేర్చిన

## MPDO వి.విజయలక్ష్మి





**కొల్లిపర అక్టోబర్ 28 (లక్ష్యం న్యూస్)**

మండలంలోని అత్తోట గ్రామంలో తుఫాన్ బాధితుల కోసం పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో వి విజయలక్ష్మి తెలిపారు. గ్రామంలో బలహీనంగా ఉన్న 26 ఇళ్లను గుర్తించి, వారి వద్దకువెళ్ళి పరిశీలించారు. అటువంటి గృహాల్లో నివసిస్తున్న 26 కుటుంబాలను తమ కార్యదర్శిని పంపి పునరావాస కేంద్రానికి రావాలని కోరారు. తుఫాను ప్రభావం ఎక్కువగా ఉన్నందువల్ల మీ ఇల్లు బలహీనంగా ఉన్నాయి కనుక మీరు పునరావాస కేంద్రాలకు రావాలి అని కోరగా వారిని నిరాకరించారు. వారు నిరాకరించడం వల్ల ఎంపీడీవో స్పందించి స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి తుఫాను చాలా తీవ్రంగా ఉన్నందువలన ఈదురు గాలులు, వర్షాలు ఎక్కువగా వస్తాయి కనుక మీకు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందువలన మీరు పునరావాస కేంద్రాలకి తరలిరావాలని కోరారు. అలాగే తుఫాను కారణంగా వారికి జరిగే నష్టాలు గురించి వివరించి వారిని పునరావాస కేంద్రానికి తరలించారు.

# హౌసింగ్ కాలనీ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

– డిప్యూటీ తహసిల్దార్ రాజేష్ కు వినతిపత్రం అందిస్తున్న సిఐటియు నాయకులు శివసాంబిరెడ్డి, కాలనీ వాసులు




**కొల్లిపర అక్టోబర్ 28 (లక్ష్యం న్యూస్)** : మండలంలో గుదిబండి వారి పాలెం హౌసింగ్ కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం తెనాలి రూరల్ కార్యదర్శి ములక శివ సాంబ రెడ్డి డిప్యూటీ తాహాసిల్దార్ రాజేష్ కు వినతిపత్రం అందజేశారు. గత నెల రోజుల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా గుదిబండి వారి పాలెం హౌసింగ్ కాలనీలో అంతర్గత రహదారులు లేకపోవడం, వర్షాకాలంలో బురదతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని సైడ్ కాలవలు నిర్మాణం లేకపోవడం వలన ఇళ్లల్లో వాడుకున్న నీరు మొత్తం రోడ్లమీదకు వచ్చి మురుగు నీరు, దోమలతో అల్లాడుతున్నామని కనీసం దోమల మందు నైనా పిచికారి చేయించడం లేదని ఆయన పేర్కొన్నారు. అధికారులు స్పందించి సత్వరమే తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇళ్లలో వాడుకునే నీరు మొత్తం రోడ్ల మీదకు రావడం వల్ల వర్షాకాలంలో బురదతో, దోమలతో అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి సత్వరమే సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ రెహానా, తిరుపతమ్మ, దుర్గ భవాని, వెంకటసుబ్బయ్య, గోపాలకృష

# ఎమ్మెల్యే ముత్తుముల సమక్షంలో వైసిపి పార్టీని వీడి టిడిపిలో చేరిన పాలకవేటి బాల చెన్నయ్య




**గిద్దలూరు అక్టోబర్ 28 (లక్ష్యం న్యూస్)**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో, తెలుగుదేశం పార్టీ నాయకులు చిన్న శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో 20వ వార్డుకు చెందిన మాజీ కౌన్సిలర్ కుమారుడు పాలకవీటి బాలచెన్నయ్య మరియు వారి అనుచరులు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే వారికీ టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

# ఉచిత అంబులెన్స్ సర్వీస్ (A/c)




- ఆర్యవైశ్య సంఘం – నందిగామ
- పూర్తి వివరాలకు సంప్రదించవచ్చు
- గమనిక:అంబులెన్స్ కు పెట్రోలు ఎంత అవసరమో అంత కొట్టించుకోగలరు

**నందిగామ ఎన్టీఆర్ జిల్లా 999**

నందిగామ పట్టణానికి సమీపం చందాపురం గ్రామానికి చెందిన శ్రామికులు పాపట్ల పవన్ కావేరి దంపతుల 12 నెలల చంటి బిడ్డ చిరంజీవి ప్రణాళిక కు నిమ్ము కారణంగా ఊపిరి తీసుకోలేని పరిస్థితి ఏర్పడింది స్థానిక పూజిత హాస్పటల్ నుండి విజయవాడ ప్రభుత్వ హస్పటల్ కు అత్యవసరంగా ఆక్సిజన్ సదుపాయం తో వెళ్లవలసి వచ్చింది ఈరోజు నందిగామ ఆర్యవైశ్య సంఘానికి చెందిన ఉచిత అంబులెన్స్ కావాలని పవన్ సోదరుడు నరేష్ (8096597173) కోరినందున ఈరోజు వారికి అంబులెన్స్ కు తగినంత పెట్రోలుం డ్రైవర్ బేటా చెల్లించు విధంగా పంపించటమైనది నందిగామ ఆర్యవైశ్య సంఘానికి నాలుగు లక్షల రూపాయల వ్యయంతో ఉచిత అంబులెన్స్ ను సమకూర్చిన మనసున్న మారాజు కపిలవాయి గంగాధర్ %ళి%గంగ%రి ఖఖ% కు హృదయ పూర్వక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు ఇట్లు ౧-౧ అంబులెన్స్ నిర్వాహకులు:పారేపల్లి సాయిబాబు– నందిగామ ఉచిత అంబులెన్స్ కావాల్సిన వారు ఈ నెంబర్ కు ఫోన్ చేయగలరు 98 490 48 238

## లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించిన మున్సిపల్ సిబ్బంది




**తెనాలి అక్టోబర్28(లక్ష్యంన్యూస్)**
తుఫాను ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో తెనాలిలోని లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజల్ని పునరావాస కేంద్రాలకు తరలించే చర్యలు పురపాలక సంఘం తీసుకుంది. స్లమ్ ఏరియాలో ఉన్న పరిస్థితుల్ని పరిశీలించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూసేందుకు చైర్పర్సన్ తాడిబోయిన రాధిక రమేష్, కమిషనర్ రామ అప్పలనాయుడు నేతృత్వంలో అధికారులు సిబ్బంది పర్యటించారు.స్థానిక గురవయ్య కాలనీలోని పూలే కాలనీలో పర్యటించిన చైర్పర్సన్ తాడిబోయిన రాధిక రమేష్, కమీషనర్ రామ అప్పలనాయుడు స్థానిక నాయకులు కటారి హరీష్ అధికారులు పునరావాస కేంద్రం ఏర్పాటు చేసిన ఎస్.టి.వి. ప్లాంట్ లో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రం కు కాలనీవాసులను తరలించారు. వారికి భోజనం వసతి కల్పించారు. ఎస్.టి.వి. ప్లాంట్ దగ్గర చెరువుని తలపించేలా ఉన్న నీటిని ఇంజిన్ ల ద్వారా తొలగించే చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు కటారి హరీష్ మాట్లాడుతూ తుఫాను ఎఫెక్ట్ కు గురయ్యే గురవయ్య కాలనీలోని పూలే కాలనీలో చైర్పర్సన్ తాడిబోయిన రాధికా రమేష్, కమిషనర్ అప్పలనాయుడు ఇతర అధికారులతో కలిసి పర్యటించి స్థానిక కాలనీవాసులను పునరావాస కేంద్రానికి పంపించడం జరిగిందని చెప్పారు. ఇదే సమయంలో అక్కడ నిండికుండుగా చెరువును తలపించే విధంగా నీరు నిలిచిపోవడంతో ఇంజన్ ద్వారా తొలగించే చర్యలు తీసుకోవడం జరిగిందని హరీష్ చెప్పారు. తదనంతరం చైర్పర్సన్ కమిషనర్ అధికారులు చంద్రబాబు నాయుడు కాలనీలోను, మల్లెపాడు వద్ద శాంతినగర్లోను, ఎస్సీఆర్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు

### - దెందులూరు బిజెపి మండల అధ్యక్షులు చీకటి లక్ష్మీ ప్రసన్న



**దెందులూరు, అక్టోబర్ 28 (లక్ష్యం):**
మొంథా తుఫాన్ తీవ్రంగా ఉన్న నేపథ్యంలో దెందులూరు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దని జాగ్రత్తగా ఉండాలని కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని దెందులూరు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి చీకటి లక్ష్మీప్రసన్న అన్నారు. మంగళవారం దెందులూరు మండలంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు , బ్యాంకు డైరెక్టర్ మండూరి బుజ్జి గోపాల్, పలువురు నాయకులతో కలిసి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తుఫాన్ నేపథ్యంలో అన్ని చర్యలు తీసుకున్నాయని అందరూ క్షేమంగా ఉండాలని అవసరమైతే తప్ప ఇంటి బయటకు రావద్దని భారతీయ జనతా పార్టీ సైతం అన్ని విధాల ప్రజలకు సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తుఫాన్ ను అందరం కలిసి ధైర్యంగా ఎలాంటి ప్రాణ నష్టం ,ఆస్తి నష్టం కలగకుండా అందరూ సమన్వయంతో జాగ్రత్తగా ఎదుర్కొందామని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు చీకటి ప్రభు చౌదరి, దెందులూరు నాయకులు శేఖర్ , వీర్రాజు,వేమన గణపతి తదితరులు ఉన్నారు.

## తుపాను అప్రమత్తతో ఎదుర్కొందాం.. అధైర్యపడకండి

### -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



మాచర్ల : అక్టోబర్ 28 మంగళవారం ( లక్ష్యం న్యూస్)
మొంథా తీవ్ర తుపాను ప్రభావంపై కూటమి ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని, నియోజకవర్గ ప్రజలు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వాతావరణ శాఖ, విపత్తుల నిర్వహణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఇచ్చిన నివేదికలు ఆధారంగా అధిక వర్షపాతంతో కలిగే నష్టాన్ని ఇప్పటికే అంచనకు ప్రభుత్వం వచ్చిందని.., ఏపీ సచివాలయం నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లు నిత్యం సమీక్షిస్తున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా టోల్ ఫ్రీ నెంబర్లును ప్రభుత్వం జారీ చేసిందని.., ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటుమన్నారు. అలానే మాచర్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల అధికారులను అప్రమత్తం చేశామని.., జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా నేతృత్వంలో అనునిత్యం మానిటరింగ్ జరుగుతోందని వివరించారు. తుపాను బాధితుల సాయం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూం ను ఏర్పాటు చేశామని, మండలాల వారీగా కంట్రోల్ రూం అధికారులను నియమించామని, 24 గంటలు ఏ సమయంలోనైనా మీరు సంప్రదిస్తే.., అధికార యంత్రాంగం సహాయ చర్యలు తక్షణమే అందిస్తారని ఎమ్మెల్యే జూలకంటి వెల్లడించారు. అధికారులతో పాటు కూటమి ప్రభుత్వం శ్రేణులు కూడా సహాయ చర్యలకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ప్రజలు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ల వివరాలు మండలాలు వారీగా ఇలా ఉన్నాయి.. కారంపూడి మండలం %-% 70930 04566, దుర్గి మండలం %-% 95732 71041, రెంటచింతల మండలం %-% 99899 91002, వెల్దుర్తి మండలం %-% 63005 02015, మాచర్ల మండలం %-% 63028 17715, మాచర్ల మున్సిపాలిటీ %- 9849905838

## మండల ప్రత్యేక అధికారిగా హౌసింగ్ డి ఇ వివేకానంద.



**దెందులూరు , అక్టోబర్ 28 (లక్ష్యం):**
తుఫాను విధుల పర్యవేక్షణ కు గాను దెందులూరు మండలప్రత్యేక అధికారిగా హౌసింగ్ డిఈ టి వివేకానంద నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వెట్రి సెల్వి ఆదేశాలు జారీ చేశారు.

## తుఫాను ప్రభావం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి కమిషనర్ రామ అప్పలనాయుడు




**తెనాలి అక్టోబరు28(లక్ష్యంన్యూస్)**
తుఫాన్ ప్రభావం మరింత బలపడనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తతగా ఉండాలని కమిషనర్ అప్పలనాయుడు అన్నారు.మొంథా తుఫాను వలన అతి భారీ వర్షాలు, పిడుగులు పడే అవకాశం ఉందని, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. తుఫాన్ వల్ల ఎలాంటి సమస్య వచ్చినా టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 6468 అలాగే సెల్ ఫోన్ నెంబర్ 98 49 98 1611 ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేశారు.తుఫాన్ ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బయటకు వెళ్ళవద్దని కమిషనర్ రామ అప్పలనాయుడు చెప్పారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉన్నందున మంచి నీటి ట్యాంకులు నింపుకోవాలని ఆయన సూచించారు. అంతేకాకుండా వాతావరణం అంతా తేమతో నిండిపోయి ఉన్నందునవిద్యుత్ పరికరాలు వాడేటప్పుడు జాగ్రత్త వహించాలన్నారు.టార్చ్ లైట్ వంటివి సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. చెంచుపేట ఇతర ప్రాంతాల్లో ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలని కట్ చేయటం కూడా జరిగింది అని చెప్పారు.చెట్ల వద్ద, విద్యుత్ తీగల కింద నిలబడవద్దని ప్రభుత్వ సూచనలు ప్రజలు పాటించాలని కోరారు. తుఫాన్ కారణంగా ఎటువంటి సమస్య ఎదురైనా వెంటనే1800-425 6468 టోల్ ఫ్రీ నెంబర్ కు గాని లేదా సెల్ నెంబర్ 98499 81611 ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కమిషనర్ అప్పలనాయుడు కోరారు. కమిషనర్ తో పాటు శానిటేషన్, ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నారు.

## అధైర్య పడద్దు :ప్రజలకు ఎమ్మెల్యే నసీర్ భరోసా




**గుంటూరు అక్టోబర్ 28 లక్ష్యం ప్రతినిధి**
.తుఫాను ముప్పుతో ప్రజలకు ఎటువంటి ప్రాణాపాయ పరిస్థితులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే నసీర్ వెల్లడించారు. మంగళవారం గుంటూరు తూర్పు లోని పునరావాస కేంద్రాలను పరిశీలించారు. ఇజ్రాయిల్ పేట ,బొంగరాల బీడు, గడ్డిపాడు ,సంజీవనగర్ తదితర ప్రాంతాల్లోని పునరావాస కేంద్రాల్లో, బాధితులకు అందుతున్న సౌకర్యాలను ఆరా తీశారు. జోరు వాన లో అయిన, కూటమి నాయకులతో కలిసి పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న బాధితులను పరామర్శించారు. ఆహారం, త్రాగునీరు ,వైద్య సేవలపై ఆరా తీశారు. నీరు నిలిచిన ప్రాంతాల్లోని నిర్వాసితులైన ప్రజలకు పురావాస కేంద్రాల్లో బస ఏర్పాటు చేస్తామని చెప్పారు .మరింత మంది బాధితులకు పునరావాస కేంద్రంలో బస కల్పిస్తామన్నారు. త్రాగునీటి సరఫరాకు, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అలాగే నిలువ నీడలేని పేదలందరికీ తుఫాను ముగిసే వరకు పునరావాస కేంద్రాల్లో రక్షణ కల్పిస్తామన్నారు.తుఫాన్ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే నసీర్ సూచించారు.

## అమ్మవారి బంగారు ఆభరణాలు అపహరణ....!

## ఎట్టకేలకు నిందితుడిని పట్టుకున్న కొల్లిపర పోలీసులు




**కొల్లిపర అక్టోబర్ 28 (లక్ష్యం న్యూస్)**
మండల పరిధిలో హనుమాన్ పాలెం లో కొలువైవున్న శ్రీశ్రీశ్రీ కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి దేవాలయంలో స్వామివారి, అమ్మవారి బంగారు నగలు మాయమయ్యాయి. హనుమాన్ పాలెం లో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ కాశి అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో సుమారు రెండున్నర సంవత్సరాల నుండి పూజారిగా పనిచేస్తున్న పన్నాల దుర్గా జయరాం అలియాస్ జయరాం శర్మ తండ్రి కృష్ణమూర్తి అను అతను విలాసవంతంగా జీవితం గడపాలని కోరికతో ఎలాగైనా డబ్బులు సంపాదించాలని దురుద్దేశంతో సుమారు 10 నెలల క్రితం అమ్మవారి అలంకరించబడిన
బంగారపు వడ్రాణం
బంగారపు రాళ్ల గాజులు %- 2
%బంగారపు రాళ్ల పోగులు %- 2
%బంగారపు అరవంకి
బంగారపు నల్లపూసల గొలుసు
బంగారపు తాడు బంగారపు సూత్రాలు పెద్దవి %- 2,
%చిన్నవి %-2
%బంగారపు గొలుసుతో ఉన్న బంగారపు పాపిడి బిళ్ళ బంగారపు ముక్కెర ల స్థానంలో నకిలీ బంగారపు వస్తువులు తయారు చేయించి వాటిని అమ్మవారికి అలంకరించి పైన తెలిపిన అసలు బంగారపు వస్తువులను ఒక్కొక్కటిగా దొంగతనంగా తీసుకెళ్లాడు. ఈ విషయమై కొల్లిపర పోలీసు వారు క్రైమ్ నెంబర్ 130/2025 %బ/ం 306, 316(2)దీబీూ% గా కేసు నమోదు చేసినారు. మొత్తం బంగారం 190 గ్రాములు గా గుర్తించారు వీటి విలువ సుమారు 20 లక్షల రూపాయలు ఉంటుంది. నిందితుడి నేర ప్రవృత్తి:
నిందితుడు గత కొన్ని నెలల నుండి అమ్మవారికి అలంకరించినటువంటి బంగారపు వస్తువులను ఒక్కొక్కటిగా తీసుకెళ్లి వాటి స్థానంలో నకిలీ బంగారపు వస్తువులను తయారు చేయించి గ్రామస్తులకు ఎటువంటి అనుమానం రాకుండా అమ్మవారి అలంకరించాడు.
నిందితుడిని పట్టుకున్న తీరు గురించి ఎస్సై వి కోటేశ్వరరావు ఈ విధంగా వివరించారు. నిందితుడు కోసం గూఢాచారులను ఏర్పాటు చేసి ఫిర్యాదు అందిన వారం రోజుల లోపే పట్టుకొని నిందితుడి వద్ద నుండి అసలు బంగారపు ఆభరణాలు స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి, నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం గాను తెనాలి 2 వ మెజిస్ట్రేట్ గారి ముందు హాజరు పరుస్తాము.
గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సూచనల మేరకు, తెనాలి ఎస్డిపిఓ బి.జనార్దన్ రావు పర్యవేక్షణలో తెనాలి రూరల్ సీఐ ఆర్.ఉమేష్, కొల్లిపర ఎస్సై పి.కోటేశ్వరరావు వారి సిబ్బందితో కలిసి పైన తెలిపిన నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్నందున సదరు పోలీస్ సిబ్బంది అందరిని ఎస్పీ అభినందించి వారికి రివార్డులు ప్రకటించారు.

## భారీ వర్షాల వల్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

### - మున్సిపల్ చైర్ పర్సన్



**లక్ష్యం న్యూస్ (నాయుడుపేట)**
**అక్టోబర్:28-**
తిరుపతి జిల్లా పరిధిలోని నాయుడుపేట పురపాలక సంఘం పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మొంథా తుఫాను నేపథ్యంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక మంగళవారం విజ్ఞప్తి చేశారు.ముందా తుఫాన్ ప్రభావం సోమ,మంగళ, బుధ వారాలలో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్నందున భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని ఇప్పటిదాకా వాతావరణ శాఖ అధికారులు ప్రకటిస్తూ ప్రజలు లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఎవరు బయటకు వెళ్ళవద్దని ఆమె సూచించారు. తుఫాను కారణంగా ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలనీ అన్న ప్రజలను కోరారు..

## ప్రభుత్వం తీసుకున్న చర్యలు ప్రజలను

## ఎంతగానో అప్రమత్తం చేశాయి : అన్నం సతీష్



**బాపట్ల అక్టోబర్28 (లక్ష్యం న్యూస్)**
తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రజలను ఎంతగానో అప్రమత్తం చేశాయి అని భారతీయ జనతా పార్టీ జ్యోతి జాతీయ కౌన్సిల్ సభ్యులు మాజీ శాసన మండల సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. తీర ప్రాంత గ్రామాల ప్రజలతోపాటు వివిధ ప్రాంతాలలో ఉన్న ప్రజలు కూడా అధికార యంత్రాంగంకు సహకరించాలి అని,బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ముందస్తు చర్యలతో జిల్లా ప్రజలను మరింత అప్రమత్తం చేశారన్నారు. పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలను తరలించి ఆస్తి,ప్రాణ నష్టాలు లేకుండా అధికార యంత్రాంగం కృషి చేస్తుందన్నారు.రాత్రికి తీరం దాటే అవకాశం ఉన్న నేపథ్యంలో భారీ గాలులు భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉందని ప్రజలందరూ అప్రమత్తంగాఉండాలన్నారు. అత్యవసరమయ్యి బయటకు వచ్చే సమయాలలో అధికారులకు సమాచారం ఇచ్చి బయటికి రావాలి రావాలని రావాలని తెలిపారు.పూరి గుడిసెలలో ఉండే ప్రజలంవరింత జాగ్రత్తగా ఉండాలని,వృద్ధులు,చిన్నారులు,బాలింతలు,గర్భిణీలు, వైద్యాధికారుల సూచనలు పాటించి మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలనారు.

## లింగంగుంట్ల వంతెనపై లారీ బోల్తా...

### ట్రాఫిక్ ను సత్వరమే క్లియర్ చేసిన ఎస్ ఐ జి అనిల్ కుమార్



**చిలకలూరిపేట అక్టోబర్ 28 లక్ష్యం న్యూస్**
నరసరావుపేట నుండి చిలకలూరిపేట వైపు లోడుతో వస్తున్న ఒక లారీ మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో లింగంగుంట్ల వంతెనపై తిరగబడింది. రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ తన సిబ్బందితో అక్కడికి చేరుకొని లారీని పక్కకు తరలించి, ట్రాఫిక్‌ను సవ్యంగా కొనసాగించేలా చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో వంతెన సైడ్ వాల్ సుమారు 20 మీటర్ల మేరకు దెబ్బతిన్నట్లు అధికారులు తెలిపారు. ఈ దారిలో ప్రయాణించే వాహనదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. వంతెనపై తాత్కాలికంగా ప్రమాద సూచికలను ఏర్పాటు చేయాలని అర్%డ%బి ఎ ఇ కి ఎస్ఐ అనిల్ కుమార్ ఫోన్ ద్వారా సమాచారం అందించి తగు భద్రతా చర్యలు తీసుకోవాలని కోరారు.

## బాపట్ల జిల్లా కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ ను పరిశీలించిన దక్షిణ కోస్తాంధ్ర ప్రత్యేక అధికారి ఆర్.పి.సిసోడియ



బాపట్ల జిల్లా కలెక్టరేట్లోని కమండ్ కంట్రోల్ రూమ్ను దక్షిణ కోస్తాంధ్ర ప్రత్యేక అధికారి సిసోడియా బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లాలో తుపాను పరిస్థితిని ఆర్.పి.సిసోడియాకు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ వివరించారు. బాపట్ల జిల్లాలో పంట కాల్వల ప్రవాహం, పునరవాస కేంద్రాల ఏర్పాటు, చేపడుతున్న సహాయక చర్యలపై సిసోడియాకు నివేదికను జిల్లా ప్రత్యేక అధికారి వేణుగోపాల్ రెడ్డి అందజేశారు. తుఫాను ఎదుర్కోవడానికి తీసుకున్న చర్యలు గురించి కలెక్టర్ వినోద్ కుమార్ వివరించారు. తుఫాన్ నేపథ్యంలో 103 గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడానికి తీసుకున్న చర్యలు గురించి తెలిపారు. పునరవాస కేంద్రాల్లో ప్రజలకు నిన్న రాత్రి నుండి భోజన సౌకర్యాలు దుప్పట్లు,బ్రెడ్,పండ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.

## తుఫాను నేపథ్యంలోప్రధాన డ్రైన్లలో పూడికలుతొలగింపు

**– జోరు వానలో పనులుపరిశీలించిన – శానిటరీ ఇనస్పెక్టర్ సిహెచ్ రమణారావు**



**చిలకలూరిపేట అక్టోబర్ 28 లక్ష్యం న్యూస్**

మొంథా తుఫాన్ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ పీ శ్రీహరిబాబు ఆదేశాల మేరకు,మంగళవారం నాడు శానిటరీ ఇనస్పెక్టర్ సిహెచ్ రమణారావు జోరువానలో సైతం వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఉండేందుకు గడియారస్థభం సెంటర్, కే బి.రోడ్డు లో ఉన్న ప్రధాన డ్రైన్లను జెసిబి తో పూడికలు తొలగింపుల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలను పరిశీలించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ షేక్ రఫానీ సూచనల మేరకు కోమల విలాస సెంటర్. మెయిన్ రోడ్డు. శారద హైస్కూల్ రోడ్డు తదితర ప్రాంతాల్లో మురుగు కాల్వలను పరిశీలించి వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## షార్ట్ సర్క్యూట్ తో పెంకుటిల్లు దగ్ధం.



**యడ్లపాడు అక్టోబర్ 28 లక్ష్యం న్యూస్**

మండల పరిధిలోని ఉన్నవ గ్రామంలో మంగళవారం దురదృష్టకర సంఘటన చోటుచేసుకుంది. గ్రామంలోని ఓ పెంకుటిల్లు కరెంటు షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా కాలిపోయింది.ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది.ఇంట్లో పల్లపోతుల పోలిరాజు అనే వ్యక్తి మాత్రమే నివాసం ఉండేవారని సమాచారం.ఆయన రోజువారి కూలీ పని నిమిత్తం తరచూ గుంటూరుకు వెళ్ళివస్తూ ఉండేవారని గ్రామస్థులు తెలిపారు.ఘటన సమయంలో ఎవ్వరు ఇంట్లో లేకపోవడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. విషయం తెలుసుకున్న ఫైర్ సేఫ్టీ సిబ్బంది ఘటనా స్థలాన్ని చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.అయితే ఆస్తి నష్టం జరిగిందని తెలుస్తోంది.పూర్తి సమాచారానికి తెలియాల్సి ఉంది.

## జిల్లాలో ఏ విధమైన ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి: సిసోడియా



**బాపట్ల అక్టోబర్28(లక్ష్యం న్యూస్)**

మొంథా తుపాను దాటికి బాపట్ల జిల్లాలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తుపాను దక్షిణ కోస్తాంధ్ర ప్రత్యేక అధికారి, ఏపీ చేనేత జోలి శాఖ ప్రధాన కార్యదర్శి ఆర్.పి.సిసోడియ ఆదేశించారు. బాపట్ల జిల్లాలో మంగళవారం ఆయన పర్యటించారు. భారీ వర్షాలకుఉధృతంగా ప్రవహిస్తున్న హైదరిపేటలోని నల్లమడ కాల్వను పరిశీలించారు. కాల్వ పరివాహక ప్రాంతం వాసులను సురక్షిత ప్రాంతానికి తరలించాలని సూచించారు. తుపాను తాకిడికి ప్రజలు, పశువుల ప్రాణాలకు ఎలాంటి నష్టం జరగరాదని, ఆస్తి నష్టాన్ని తగ్గించాలని దక్షిణ కోస్తాంధ్ర ప్రత్యేక అధికారి సిసోడియా చెప్పారు. పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్న ప్రజలకు ఎలాంటి సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులంతా చక్కని ప్రణాళికతో ముందుకు సాగడంపై అభినందించారు. పంట కాల్వల ప్రవాహంతో ప్రజలకు ఎలాంటి నష్టం లేకుండా చూడాలన్నారు.తుపానును ఎదురుకోవడానికి సమగ్ర ప్రణాళికతో ముందస్తుగా అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. జిల్లాలో చేపడుతున్న సహాయక కార్యక్రమాల గురించి వివరించారు. 30 ప్రధాన కాల్వలు, 42 మధ్యస్థ కాల్వలు జిల్లాలో ఉండగా, 103 గ్రామాలను తాకుతూ ఆ కాల్వలు వెళ్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఆ గ్రామాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని చెప్పారు. జిల్లాలో 440 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇప్పటివరకు 6,664 మందికి ఆశ్రయం కల్పించామన్నారు. ఆశ్రయం పొందుతున్న వారికి అలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. నల్లమడ, తుంగభద్ర కాల్వల పరివాహక ప్రాంతాల గురించి వివరించారు. జిల్లాలో పరిస్థితులు, సహాయక చర్యలపై సిసోడియాకు జిల్లా కలెక్టర్ సమగ్ర నివేదికను అందించారు.ఆయన వెంట జల వనరుల శాఖ జిల్లా అధికారి అబూతలీమ్, జెఈ సునీత, తదితరులు ఉన్నారు.

# పేట పురపాలక సంఘంలో అక్రమ నిర్మాణాల పర్వం

## - టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ పై తీవ్ర ఆరోపణలు

**చిలకలూరిపేట అక్టోబర్ 28 లక్ష్యం న్యూస్**

మునిసిపాలిటీలో టౌన్ ప్లానింగ్ విభాగం అవినీతి ప్లానింగ్ విభాగంగా మారిపోయింది. పట్టణంలో అనుమతి లేని నిర్మాణాలను అడ్డుకోవలసిన పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు సొమ్ములు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలతో పాటుగా పట్టణంలో అక్రమ నిర్మాణాల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పురపాలక సంఘంలోని టౌన్ ప్లానింగ్ విభాగం, ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ తీరుపై పట్టణ ప్రజలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణాభివృద్ధి, నిబంధనలను పక్కన పెట్టి, అక్రమ ఆదాయమే లక్ష్యంగా సూపర్వైజర్ వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**నిబంధనలకు విరుద్ధంగా భారీ నిర్మాణాలు**

కొన్ని నెలల క్రితం పట్టణంలోని ఒక ప్రముఖ ఆసుపత్రి కూల్చివేయబడిన స్థలంలో, ఎలాంటి ప్లాన్ ఆమోదం లేకుండానే సూపర్ మార్కెట్ నిర్మాణం జరుగుతోందని ఈ నిర్మాణం కోసం భారీ గుంతలు తవ్వుతున్నారు. ప్రస్తుతం తుఫానుల నేపథ్యంలో, చుట్టూ ఇళ్లు, పక్కనే ఆసుపత్రులు ఉన్న ప్రాంతంలో ఇటువంటి గుంతలు తవ్వడం వలన ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. భద్రతా ప్రమాణాలను, పురపాలక నిబంధనలను పూర్తిగా విస్మరించడంపై ప్రజల నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమవుతోంది.

**నందిపాడు రోడ్డులో అనుమానాస్పద నిర్మాణం**

ఇదే విధంగా, పట్టణంలోని నందిపాడు రోడ్డులో కూడా భారీ షెడ్డు నిర్మాణం అనుమతి తీసుకున్నారో లేదో తెలియకుండానే జరుగుతోందని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. చిలకలూరిపేటలో ఇలాంటి నిబంధనలకు విరుద్ధమైన నిర్మాణాలు లెక్కకు మించి ఉన్నాయని పట్టణవాసులు పేర్కొంటున్నారు.

**కనబడని అక్రమాలు? కాసుల మత్తులో ఉన్నారా?**

పట్టణంలో బహిరంగంగా జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాలన్నీ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్కు కనబడట్లేదా? లేదా కనబడుతున్నా, అక్రమ కాసుల మత్తులో ఉండి చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారా? అని పట్టణ ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు. అధికారుల అండదండలు లేకుండా ఇటువంటి భారీ అక్రమ నిర్మాణాలు జరగడం అసాధ్యమనేది ప్రజల అభిప్రాయం.

**తుఫానుపై శ్రద్ధకు బదులు ఆదాయంపై దృష్టి**

ప్రస్తుతం అధికార యంత్రాంగమంతా తుఫానుల నుండి ప్రజలను రక్షించడానికి, సహాయక చర్యలపై శ్రద్ధ పెట్టిన తరుణంలో, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ మాత్రం అక్రమ ఆదాయంపై దృష్టి సారించారని తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజల భద్రతకు, పట్టణ ప్రణాళికకు సంబంధించిన కీలక విభాగంలో బాధ్యతారాహిత్యం ప్రదర్శించడం పట్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.




**తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్**

పట్టణంలో జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాలపై, టౌన్ ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న అవకతవకలపై సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించి, సమగ్ర విచారణ జరిపించాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తున్న నిర్మాణాలు, వాటికి సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే, అక్రమ నిర్మాణాల వలన భవిష్యత్తులో పట్టణ ప్రజలకు పెను ప్రమాదాలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

# తుఫాన్ సహాయక చర్యల్లో మున్సిపల్ అధికారులు.

## పట్టణంలో విస్తృతంగా పర్యటిస్తున్న కమిషనర్ పీ శ్రీహరిబాబు.

**చిలకలూరిపేట అక్టోబర్ 28 లక్ష్యం న్యూస్**

మొంథా తుఫాన్ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని మాజీమంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు ప్రతిష్టమైన చర్యలు తీసుకున్నారు.పలువురు అధికారులను బృందాలు గా ఏర్పాటు చేసి శివారు ప్రాంతాలు లోతట్టు ప్రాంతాలు.టెయిల్ పాండ్ ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ పి శ్రీ హరి బాబు అన్ని ప్రాంతాలను పరిశీలించారు. అన్న క్యాంటీన్ లో ఆహార పదార్థాలు అందుబాటులో ఉంచాలని సూచనలు చేశారు. పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగేలా చర్యలు తీసుకున్నారు.. నాలుగు చోట్ల పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తుఫాను ప్రభావం తగ్గేవరకు అందరూ అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు..

**లోతట్టు ప్రాంతాల్లో డి ఈ ఈ అబ్దుల్ రహీం..**

పట్టణంలో సంజీవ నగర్,శాంతి నగర్.వడ్డిపాలెం,జిడ్డు కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, అడ్డరోడ్డు సెంటర్ ప్రాంతాల్లో డ్రైన్లను మున్సిపల్ డి.ఈ.ఈ.అబ్దుల్ రహీం పరిశీలించారు.అదే విధముగా వర్షపు నీరు నివాస గృహాలలో చేరకుండా నీటిని



తోడే మోటార్లను సిద్ధం చేశారు, సహాయక చర్యలకు కావలసిన ఏర్పాట్లు అన్ని చేసినట్లు వారు తెలిపారు,నాలుగు జీపులతో నీటిని తోడే సిబ్బంది.ఏఈ లు అందుబాటులో ఉన్నారని వారు పేర్కొన్నారు

# అప్రమత్తతతో సహాయక చర్యలపై దృష్టి సారించండి..!

**– టెలికాన్ఫిరెన్స్ ద్వారా అన్ని శాఖల అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**

**నరసరావుపేట అక్టోబర్ 28 (లక్ష్యం న్యూస్)**

మొంథా తుఫాన్ నేపథ్యంలో.. జిల్లాలో భారీ వర్షాలు కురుస్తుండడంతో రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి మట్టంపై అప్రమత్తంగా ఉంటూ.. సహాయక చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశారు.మొంథా తుఫాను వర్షాల పరిస్థితులను ఎదుర్కొనే సహాయక చర్యలు, సంసిద్ధతపై జిల్లా కలెక్టర్ అధికారులతో మంగళవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పంట నష్టం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, అత్యవసర సహాయక చర్యలపై తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భారీవర్షాల కారణంగా జిల్లాలో అన్ని నదులు, రిజర్వాయర్లలో వరదనీరు పెరిగే అవకాశాలు ఉండడంతో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. రిజర్వాయర్లు, చెరువులపై ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం అన్ని ప్రాజెక్టులకు అధికంగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో అక్కడి ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను కూడా అప్రమత్తం చేయాలని, చెరువులకు గండ్లు పడకుండా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు నిరంతర నిఘా ఉంచాలన్నారు. ముందు జాగ్రత్తగా రిజర్వాయర్లు, చెరువులు, నదీ తీరప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. పరిస్థితులను బట్టి లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన సహాయక చర్యలను సిద్ధం చేసుకోవాలన్నారు. పునరావాస కేంద్రాల గుర్తించటం జరిగింది, ముందస్తుగా వైద్య సహాయక శిబిరాలను, అత్యవసర మందులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి జిల్లాలోని అన్ని ఏరియా ఆసుపత్రులు, పీహెచ్ సిలలో సకాలంలో డాక్టర్లు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అందుబాటులో ఉండాలని, బాలింతలు,గర్భిణీలను సురక్షితమైన ప్రాంతాల్లో ఉంచి ప్రత్యేక సంరక్షణ అందివ్వాలన్నారు. అన్ని గ్రామ, పట్టణ ప్రాంతాల్లో.. పారిశుధ్యం లోపించకుండా.. చర్యలు తీసుకోవాలన్నారు.తాగునీరు కలుషితం కాకుండా సంబందిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వర్షాకాలంలో.. అంటూ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రజారోగ్య భద్రతపై దృష్టి సారించాలన్నారు. గ్రామ, సచివాలయ కార్యదర్శులు సహాయక చర్యలను సిద్ధంగా ఉండాలన్నారు.వ్యవసాయ,ఉద్యానవన పంటల సాగు చేసే రైతులను అప్రమత్తం చేయాలని పంట నష్టం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై రైతులను అప్రమత్తం చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడా పాడి సంరక్షణకు, పశు నష్టం జరగకుండా పశు సంవర్ధక సహాయకులు బాధ్యత వహించాఅలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు వర్షాల కారణంగా విద్యుత్ అంతరాయం అయితే.. వెంటనే దానిని పునరుద్ధరించేలా చర్యలు చేయపట్టాలన్నారు.పోలీసు, రెవెన్యూ, ఫైర్, విపత్తుల నిర్వహణ, రెస్క్యు టీమ్ సిబ్బంది సమన్వయం తో.. ముందుకెళ్లాలన్నారు. ఇరిగేషన్



అధికారులు ఎప్పటికప్పుడు ప్రాజెక్టుల్లో నీటిమట్టంపై సమాచారం అందివ్వాలన్నారు. తెప్పలు, గాలి ట్యూబులు, మరబోట్లు లాంటి విపత్తు నిర్వహణ సహక ఏర్పాట్లను సిద్ధంగా ఉంచాలన్నారు. తుఫాను ప్రభావం కారణంగా... అధికంగా గాలులు వేయటం ద్వారా చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోయే అవకాశాలు ఉన్నాయని.. విద్యుత్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలన్నారు. అధిక వర్షాలు కురవడం వలనరిజర్వాయర్లు, నదులు, వాగులు, వంకలు, చెరువులు.. ఉప్పొంగే అవకాశాలు ఉన్నందున.. పరివాహక ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ అవసరమైన సహాయక చర్యలను అందించేందుకు సంబందిత సిబ్బందితో 24 గంటలు సిద్ధంగా ఉండాలన్నారు.

# నరసరావుపేటలో ఆటోనగర్ ఏర్పాటు

## 25 సంవత్సరాల కల నెరవేర్చండి

### నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుని కోరిన ఆటోడ్రైవర్లు



**నరసరావుపేట అక్టోబర్ 28 (లక్ష్యం న్యూస్)::**

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో గత 25 సంవత్సరాలుగా ఆటో స్టాండ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న ఆటో డ్రైవర్లకు శుభవార్త. నియోజకవర్గంలోని ఉప్పలపాడు గ్రామ సమీపంలో ఆటోనగర్ నిర్మాణానికి భూమి సేకరణ చేశారు.. ఈ నేపథ్యంలో ఆటో డ్రైవర్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబును కలిసి, నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే ఈ సమస్యను సానుభూతితో విని, త్వరితగతిన పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ ఆటోనగర్ నిర్మాణానికి నిరంతరం కృషి చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఇతర మంత్రులను కలిసి అనుమతులు పూర్తి చేయించి, నిర్మాణాన్ని త్వరితగతిన ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఈ చర్యలు డ్రైవర్లలో ఆశలు రేకెత్తించాయి.నగరంలో 500కి పైగా ఆటోలు ప్రయాణికులకు సేవలందిస్తున్నప్పటికీ, స్టాండ్ లేకపోవడంతో రోడ్లపై వాహనాలు ఆపుకుని ట్రాఫిక్ జామ్లు, పోలీసులతో ఘర్షణలు, ఆదాయంలో 30-40 శాతం క్షీణత వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. 2018లో ట్రాఫిక్ సమస్యలపై చర్చలు జరిగినా, ఇప్పటివరకు పరిష్కారం లేకపోవడంతో డ్రైవర్లు ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకుని అభ్యర్థన పత్రం సమర్పించారు.గుంటూరు లోని ఆటోనగర్, విజయవాడలోని 1966లో స్థాపించబడిన జవహర్లాల్ నెహ్రూ ఆటో నగర్ (ఆసియాలోనే అతిపెద్ద ఆటో హబ్) మోడళ్లను అనుసరించి, నరసరావుపేటలో 5-10 ఎకరాల్లో ఆటోనగర్ ఏర్పాటు చేస్తే ట్రాఫిక్ సమస్యలు 60 శాతం తగ్గుతాయని, డ్రైవర్ల ఆదాయం పెరుగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇక్కడ పార్కింగ్, మెయింటెనెన్స్ సౌకర్యాలతో పాటు 200కి పైగా ఉద్యోగాలు సృష్టి కావచ్చని స్థానికులు భావిస్తున్నారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ "నరసరావుపేట అభివృద్ధికి ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కారం కీలకం. గుంటూరు, విజయవాడలాగా ఇక్కడ కూడా ఆటోనగర్ను త్వరలో ఏర్పాటు చేస్తాను. జిల్లా కలెక్టర్తో చర్చించి, భూమి కేటాయింపు, నిధులు, అనుమతులు పూర్తి చేస్తాను" అని హామీ ఇచ్చారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉండాలి అని సూచిస్తున్న : కుమారస్వామి

**చెరుకుపల్లి అక్టోబర్ 28( లక్ష్యం న్యూస్ ):-**
ముప్పుతో ప్రజలకు ప్రాణాపాయ పరిస్థితులు ఆస్తి నష్టం తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని గౌరవనీయులైన రెవిన్యూ మరియు స్టాంపులు శాఖ మంత్రి వర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ గారి ఆదేశాలు మేరకు మరియు అనగాని శివప్రసాద్ గారి సూచనలు మరియు సలహాలు మేరకు మెందాతూపాన్ హెచ్చరికల దృష్ట్యా ముందస్తు గానే ఎర్పాటు చేసిన తూర్పు పాలెం గ్రామ పంచాయతీ పునరావాస కేంద్రాలను పరిశీలించిటం జరిగింది కేంద్రాల్లో బాధితులకు అందుతున్న సౌకర్యాలను ఆరా తీశారు జోరు


వానలో అయినా కూటమి నాయకులతో కలిసి పునరావస్తు

కేంద్రాల్లో తలదాచుకున్న ఆహారం త్రాగునీరు వైద్య సేవలపై ఆరా తీశారు ఈ కార్యక్రమం లో చెరుకుపల్లి మండల ఎమ్మార్వో పద్మావతి గారు, రేపల్లె నియోజకవర్గ టిడిపి పొలిటికల్ మేనేజర్ పూషడపు. కుమారస్వామి గారు, మండలపార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు గారు, మండల పార్టీ ఉపాధ్యక్షులు పూషడపు రామకృష్ణ గారు, జనసేన రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త మత్తి భాస్కర్ రావు గారు, బీసీ నాయుకులు దివి రాంబాబు గారు, బూత్ ఇంచార్జ్ లు మత్తి పవన్ కృష్ణ గారు, యడం సీతారామయ్య గారు మరియు కూటమి నాయుకులు పాలుగోన్నారు.

# మెంథా తుఫాన్ - ప్రజలకు పోలీసు శాఖ పలు సూచనలు,హెచ్చరికలు జారీ


**యడ్లపాడు అక్టోబర్ 28 లక్ష్యం న్యూస్**

వాతావరణ శాఖ సమాచారం ప్రకారం, బంగాళాఖాతంలో ఏర్పడిన "మెంథా" తుఫాన్ తీవ్రతరమై,ఈ రాత్రికి తీర ప్రాంతాలను తాకే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కొరకు పోలీసులు మరియు జిల్లా యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉన్నారని ఎస్ ఐ టి శివరామకృష్ణ తెలిపారు.జనసామాన్యులు గమనించ వలసిన విషయాలు ు తుఫాన్ సమయంలో నిర్లక్ష్యం వలన ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టానికి దారితీసే అవకాశం ఉన్నందున కింది సూచనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు.గాలి, వర్షం బలంగా ఉండే అవకాశం ఉన్నందున ఇళ్ల కిటికీలు, తలుపులు బలంగామూసివేయలని,పైకప్పు టైల్స్, షీట్లు సడలిపోయి ఉంటే ముందుగా బిగించుకోవాలని,విద్యుత్ సరఫరా నిలిచిపోవచ్చు కాబట్టి టార్చ్, బ్యాటరీ లైట్లు సిద్ధంగా ఉంచుకోవాలని.అవసరమైతే తాగునీరు, డ్రై ఫుడ్, ప్రథమ చికిత్స సామగ్రిముందు గానేనిల్వచేసుకోవాలని అన్నారు.తెగిపోయిన విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్‌లు, పడిపోయిన చెట్ల దగ్గరికి వెళ్లవద్దుఅని,విద్యుత్ సంబంధిత ప్రమాదాల గురించి వెంటనే విద్యుత్ శాఖ లేదా పోలీసులకు సమాచారం ఇవ్వలని,రోడ్లపై చెట్లు, విద్యుత్ స్తంభాలు పడిపోయినట్లు గమనించినప్పుడు పోలీసులకు తెలియజేయలని,అవసరమైతే తప్ప లేకపోతే వాహన ప్రయాణాలు మానుకోండి. భారీ వర్షం, గాలులు ఉన్నప్పుడు రోడ్లపై ప్రయాణం ప్రమాదకరంఅని,ప్రభుత్వం, పోలీసు, రెవెన్యూ శాఖలు జారీ చేసే అధికారిక ప్రకటనలనే నమ్మండి.సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు, అపోహాలు పంచరాదు.అత్యవసర పరిస్థితుల్లో 100 / 112 / స్థానిక పోలీస్ స్టేషన్ నెంబర్ కు కాల్ చేయలని,పోలీస్ బృందాలు అన్ని ప్రాంతాల్లో గస్తీ విధులు నిర్వహిస్తున్నాయని,తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో రక్షణ, తరలింపు చర్యలు సిద్ధంగా ఉంచబడ్డాయని,ఫైర్ సర్వీస్, రెవెన్యూ, హెల్త్, విద్యుత్ శాఖలతో సమన్వయం చేస్తూ 24 గంటలు డ్యూటీలో ఉన్నామని,ప్రజల భద్రతే మా ప్రాధాన్యత. ఎవరికైనా సహాయం అవసరమైతే ఆలస్యం చేయకుండా పోలీసులను సంప్రదించలని,ప్రజలు ప్రశాంతంగా, అప్రమత్తంగా ఉండి అధికారులు ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటించగలరని, మీ ప్రాణం %-% మీ కుటుంబం %-% మీ బాధ్యత. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ మీతో ఉంటుందని ఎస్సై టి శివరామకృష్ణ తెలిపారు.

# మొంథా తుపాను బీభత్సం.. వేపగుంటలో చెట్లు, స్తంభాలు నేలకొరిగి విద్యుత్ అంతరాయం

## విద్యుత్ సిబ్బంది అప్రమత్తం - వేగంగా పునరుద్ధరణ పనులు పూర్తి

పెందుర్తి, లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 28::
మొంథా తుఫాను ప్రభావంతో పెందుర్తి నియోజకవర్గంలోని వేపగుంట, అప్పల నరసింహ కాలనీ, రవి నగర్, నాయుడు తోట ప్రాంతాల్లో గాలివాన బీభత్సం సృష్టించింది. బలమైన ఈదురుగాలులతో చెట్లు నేలకొరిగి రహదారులు మూసుకుపోయాయి. పలుచోట్ల విద్యుత్ స్తంభాలు వంగిపడడంతో టెన్షన్ వైర్లు తెగిపోయాయి. దీంతో అనేక కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.
విషయం తెలుసుకున్న వేపగుంట విద్యుత్ శాఖ ఏడీఈ,ఏఈసురేష్ వెంటనే సిబ్బందిని సంఘటనా స్థలాలకు



పంపారు. విద్యుత్ లైన్‌మెన్లు బత్తిని వినోద్‌కుమార్, కంచిపాటి జగదీష్‌కుమార్, మోహన్, దుర్గా తదితరులు రాత్రివేళల్లోనే పరిస్థితిని అంచనా వేసి తక్షణమే మరమ్మతు పనులు చేపట్టారు.వేగంగా చర్యలు తీసుకోవడంతో విద్యుత్



సరఫరా పునరుద్ధరించబడింది. ప్రమాదం సంభవించకుండా విద్యుత్ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించడం స్థానికులు అభినందించారు.స్థానిక ప్రజలు అధికారులు, సిబ్బంది తక్షణ స్పందనకు కృతజ్ఞతలు తెలిపారు.

# జాగ్రత్తగా ఉండండి.. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దు...



- మొంథా నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేసిన స్పెషల్ సీఎస్ అజయ్ జైన్
- అనవసర ప్రయాణాలు చేయొద్దని, సముద్ర తీరానికి వెళ్లొద్దని కలెక్టర్ విజ్ఞప్తి

**విశాఖపట్టం, లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 28 :**
మొంథా తుపాను తీవ్రత ఎక్కువని, ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని రాష్ట్ర స్పెషల్ సీఎస్ అజయ్ జైన్ సూచించారు. శిథిల భవనాల్లో, నిర్మాణ దశల్లో ఉన్న భవనాల్లో ఉండరాదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన సైక్లోన్ సెంటర్లకు గానీ, పునరావాస కేంద్రాలకు గానీ వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. మొంథా తుపాను నేపథ్యంలో సోమవారం సాయంత్రం విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తో కలిసి అజయ్ జైన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు యంత్రాంగం చేసిన ఏర్పాట్లను, సన్నద్ధత గురించి వివరించారు. మొంథా సోమవారం సాయంత్రం నాటికి విశాఖపట్టణానికి 560 కి.మీ. ఆగ్నేయ దిశలో ఉందని, గంటకు 19 కి.మీ. వేగంతో తీరానికి వస్తోందని పేర్కొన్నారు. 28వ తేదీ అర్ధరాత్రి గానీ, 29వ తేదీ తెల్లవారు ఝూమున గానీ తుపాను తీరం దాటుతుందని చెప్పారు. ప్రస్తుతానికి కాకినాడ పశ్చిమ దిశలో తీరం దాటే అవకాశం ఉందని, అయితే దిశ మారొచ్చని అజయ్ జైన్ స్పష్టం చేశారు. కోస్తా తీరంలో 17 నుంచి 19 జిల్లాలు ప్రభావితం కానున్నాయని, వాటిలో 9 జిల్లాలో తీవ్రంగా ప్రభావితం అవుతాయని, వాటిలో 87 మండలాలు, 705 గ్రామాలు ఉన్నాయని పేర్కొన్నారు. 16 అర్బన్ ప్రాంతాలు కూడా ప్రభావం అవుతున్నాయని వివరించారు.శ్రీకాకుళం నుంచి ఉమ్మడి ఉభయ గోదావరి వరకు తొమ్మిది జిల్లాల పరిధిలో 1,058 పునరావాస కేంద్రాలను గుర్తించామని, వాటిల్లోకి 32,467 మందిని తరలించేందుకు ఏర్పాట్లు చేశామని చెప్పారు. అక్కడ తాగునీరు, టాయిలెట్లు, మందులు, చిన్నపిల్లలకు పాలు, ఆహారం వంటి వసతులు సమకూరుస్తున్నామని వెల్లడించారు. సహాయక చర్యల నిమిత్తం ఆరు ఎన్టీఆర్ఎఫ్, ఐదు ఎస్టీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయని తెలిపారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో 13 వేల స్తంభాలు అందుబాటులో ఉంచామన్నారు. అందరూ కలిసి సుమారు 6వేల మంది వరకు సిబ్బంది అందుబాటులో ఉన్నారని వివరించారు. ఈ క్రమంలో కోస్తా తీరంలోని అన్ని జిల్లాల అధికారులను అప్రమత్తం చేశామని, హోర్డింగులు తొలగించాలని, మ్యాన్ హోల్స్ ను సరిచేయాలని చెప్పామని గుర్తు చేశారు. జలాశాయాల వద్ద పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా చర్యలు చేపట్టామన్నారు. 28వ తేదీ ఉదయం నుంచి సాయంత్రం వరకు 4.7 సెం.మీ. వర్ష పాతం నమోదైందని పేర్కొన్నారు. రాబోయే 38 నుంచి 46 గంటలు చాలా కీలకమని, ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**కొండవాలు ప్రాంతాల ప్రజలు పునరావాస కేంద్రాలకు రావాలి : జిల్లా కలెక్టర్**

ఈ రెండు రోజులూ అనవసర ప్రయాణాలు చేయరాదని, తీర ప్రాంతాలను సందర్శించవద్దని విశాఖ ప్రజలను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. మొంథా తుపాను తీవ్ర ప్రభావం చూపనున్న కారణంగా ప్రజలంతా ఇళ్లలోనే ఉండాలని సూచించారు. కొండవాలు ప్రాంతాల ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని కోరారు.



అత్యవసరమైతే కంట్రోల్ రూమ్ నెం.0891-2590100, 0891-2590102లను సంప్రదించాలని సూచించారు. అలాగే జీవీఎంసీ పరిధిలోని వాట్సాప్ నెం.96669 09192ను కూడా అనుసరించి సహాయం పొందవచ్చని చెప్పారు. 11 మండలాల పరిధిలో 15 తీర ప్రాంత గ్రామాలు తీవ్రంగా ప్రభావితం కానున్నాయని, ఈ క్రమంలో వారందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేశామని వివరించారు. ఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో 500 స్తంభాలు అందుబాటులో ఉన్నాయని, 430 మంది సిబ్బంది కూడా అందుబాటులో ఉన్నారని పేర్కొన్నారు. గోస్తనీ, మేఘాద్రి గెడ్డ, గంభీరం రిజర్వాయర్ల వద్ద ప్రజలను అప్రమత్తం చేశామన్నారు. తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. అన్ని సచివాలయాల సిబ్బంది పర్యవేక్షణలో పునరావాస కేంద్రాలను అందుబాటులోకి తెచ్చామని, మందులు, ఇతర వసతులు సమకూర్చామని చెప్పారు. ఇండియన్ నేవీ సహాయం కోరామని, హెలికాప్టర్లను అందుబాటులో ఉంచాలని చెప్పామన్నారు. అలాగే ఎన్టీఆర్ఎఫ్, ఎస్టీఆర్ఎఫ్ బృందాలకు సంబంధించి 90 మంది సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొనేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు.

# పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన తాసిల్దార్

## :- తుఫాన్ తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





**పెదకాకాని అక్టోబర్ 28. లక్ష్యం న్యూస్ :** మొంథా తుఫాన్ తీవ్రత ఎక్కువగా ఉంటుందన్న ఆదేశాలతో అధికారులు అప్రమత్తం అయ్యారు. మండల పరిధిలోని నంబూరు, ఉప్పలపాడు, వెనిగండ్ల, పెదకాకాని గ్రామాలలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి లోతట్టు ప్రాంతంలో ఉన్న 329 ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. అక్కడున్న ప్రజలకి ఆహారం మంచినీరు వైద్య సేవలు నిరంతరం అందేలా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి సమస్యలు తలెత్తిన అధికారులకి సమాచారం అందించాలని తాసిల్దార్ కృష్ణ కిషోర్, ఎంపీడీవో శ్రీనివాసరావు కోరారు. మండల గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరుగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. దీనితో మండల వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలకి తుఫాన్ పై అవగాహన కల్పిస్తున్నారు, పెదకాకాని తాసిల్దార్ కృష్ణకాంత్ అధికారులతో కలిసి లోతట్టు ప్రాంతాల్లో పర్యటన చేస్తున్నారు. తుఫాన్ ప్రభావంతో ప్రజలకి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, ప్రాణ,ఆస్తి నష్టం,పశువుల నష్టాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.గత రెండురోజులు గా వర్షం కురుస్తుండటంతో, తుఫాన్ తీరం దాటే సమయంలో జాగ్రత్త గా ఉండేలా ప్రజలని అప్రమత్తం చేయాలని ఆయా శాఖల అధికారులని ఆదేశించారు.మొంథా తుఫాన్ ప్రభావం మరో రోజులపాటు ఉండనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనియ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకున్నారు.రెవిన్యూ, పంచాయతీరాజ్,వైద్య శాఖ,పోలీస్,విద్యుత్, వ్యవసాయ,పశుసంవర్ధక శాఖ, నీటిపారుదల శాఖ, విద్య అన్ని శాఖల అధికారులు సమన్వయంతో గ్రామాల్లో పర్యటిస్తున్నారు .గ్రామస్థాయి అధికారి నుండి మండల స్థాయి వరకు అధికారులు మొంథా తుఫాను ఎదుర్కోనేల మండల పరిషత్,తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ 24గంటలు అందుబాటులో ఉంచారు.ఎలాంటి అత్యవసర పరిస్థితిలోనైనా అధికారులు సిద్ధంగా ఉంటారని ప్రజలు సహకరించుకోవాలని కోరారు.

# పేకాట స్థావరంపై ఆకస్మిక దాడులు: ఎస్సై పి కోటేశ్వరరావు



**కొల్లిపర అక్టోబర్ 28 (లక్ష్యం న్యూస్)**
మండలంలోని దావులూరు గ్రామంలో ఈరోజు పేకాట స్థావరంపై కొల్లిపర పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. విశ్వసనీయ వర్గాల సమాచారంతో ఈ దాడులు నిర్వహించడం జరిగింది. దావులూరు గ్రామ శివారులలో పేకాట ఆడుతున్నారని సమాచారం అందుకున్న ఎస్సై పి కోటేశ్వరరావు తన సిబ్బందితో వెళ్లి ఆకస్మిక దాడులు చేశారు. ఈ దాడులలో పేకాట, బిళ్ళాటలు నిర్వహిస్తున్నటువంటి 7 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.7,400 లు నగదు, 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని సీజ్ చేసి కేసు నమోదు చేశారు. తదనంతరం ఎస్సై పి కోటేశ్వరరావు మాట్లాడుతూ మండల పరిధి గ్రామాలలో పేకాట, కోడి పందాలు, జూదం, బిళ్ళఆటలు, గంజాయి లాంటి వగైరా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఊరుకునేది లేదని ఎస్సై పి కోటేశ్వరరావు తెలిపారు.

# జిల్లా వ్యవసాయ అధికారి పర్యటన



**యడ్లపాడు అక్టోబర్ 28 లక్ష్యం న్యూస్**
మండల కేంద్రమైన యడ్లపాడు గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం. జగ్గారావు మంగళవారం పర్యటించారు.ఈ సందర్భంగా స్థానిక రైతులతో సమావేశమై, మొంథా తుఫాన్ ప్రభావం,వర్షాబావ పరిస్థితులు,రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు,వారు తీసుకుంటున్న జాగ్రత్తలపై వివరాలు సేకరించారు.మొంథా తుఫాన్ ప్రభావిత మండలాల్లో, గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పల్నాడు జిల్లాలో సాగు చేస్తున్న పత్తి మరియు ఇతర వాణిజ్య పంటలకు నీరు మునిగే పరిస్థితులు తలెత్తాయని ఆయన పేర్కొన్నారు.పొలాల్లో నీరు ఎక్కువగా నిల్వ ఉండకుండా తక్షణమే తొలగించాలని, పంట ఎదుగుదలకు ఉపయోగపడే బూస్టర్ ఎరువులు వేయాలని రైతులకు సూచించారు.అలాగే తెగుళ్లు, పురుగుల నివారణ చర్యలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు.జగ్గారావు మాట్లాడుతూ ప్రతి మండల వ్యవసాయ అధికారి,సహాయకులు తమ హెడ్‌క్వార్టర్‌లలో రైతులకు అందుబాటులో ఉండాలని,మొంథా తుఫాన్ ఔట్రిచ్ కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు.మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ మాట్లాడుతూ పంట నష్టాలు సంభవించిన వెంటనే రైతులు సంబంధిత వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ జీవన్, వ్యవసాయ సహాయకులు అనుపమ,బిలాల్, గ్రామ పెద్దలు, నాయకులు,రైతులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో ఆటో స్టాండ్ కోసం డ్రైవర్ల వినతి

## స్పందించిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు త్వరలో ఏర్పాటుకు హామీ

నరసరావుపేట అక్టోబర్ 28 (లక్ష్యం న్యూస్)::
ఆటో స్టాండ్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఆటో డ్రైవర్లు అందరూ కలిసి మంగళవారం నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు కార్యాలయానికి వెళ్లి, సమస్యను పరిష్కరించాలని కోరారు.పట్టణంలో ఆటో స్టాండ్ నిర్మాణం కోసం వినతి పత్రం అందజేసిన డ్రైవర్లు, స్టాండ్ లేక అనేక కష్టాలు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యేకు వివరించారు. దీనికి స్పందించిన డాక్టర్ చదలవాడ అరవింద బాబు, మున్సిపాలిటీ



కమిషనర్ ను సంప్రదించి త్వరలోనే ఆటో స్టాండ్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటోడ్రైవర్లు ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సూర్యలంకకు వెళ్లే రహదారిలో నేలకొరిగిన చెట్లు



**బాపట్ల అక్టోబర్28( లక్ష్యం న్యూస్ )**
బాపట్ల నుండి సూర్యలంక వెళ్లే దారిలో ఆదర్శనగర్ వద్ద భారీ వర్షాలు,గాలులు కారణంగా రోడ్డుకు అడ్డంగా చెట్టు పడిపోవడంతో సమాచారం అందుకున్న బాపట్ల డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ, సీఐ శ్రీనివాసరావు సంఘటన ప్రదేశానికి చేరుకొని తుఫాను పునరావస కేంద్రం వద్ద గల జెసిబి సహాయంతో చెట్టు పడిపోయిన 10 నిమిషాల్లోపే ఆ చెట్టును తొలగించారు. ఇదేవిధంగా మండలంలోని అనే గ్రామాలలో సిబ్బంది ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షణ చేస్తున్నారు.

# కొండూబోట్ల పాలెం పునరావస కేంద్రానికి స్థానిక లోతట్టు ప్రాంత ప్రజలు తరలింపు..





**బాపట్ల రూరల్ 28(లక్ష్యం న్యూస్)**
బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు ఆర్డిఓ గ్లోరియా నేతృత్వంలో బాపట్ల తాసిల్దార్ సలీమా ఆధ్వర్యంలో బాపట్ల మండలం కొండుబొట్లపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావస కేంద్రానికి నాగరాజు కాలవ గట్టున ఉన్న ప్రజలను అలాగే పూరిపాకలలో నివసిస్తున్న ప్రజలను మరియు ప్రమాదకరంగా ఉన్న ఇళ్లను గుర్తించి కొండుబొట్లపాలెం సెక్రెటరీ ఝాన్సీ లక్ష్మి ఈ ప్రాంత ప్రజలను పునరావస్తు కేంద్రానికి తరలించడం జరిగింది. పునరావాస కేంద్రంలో నివసిస్తున్న పిల్లలు, పెద్దలు, గర్భిణీ స్త్రీలను, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా చూసుకుంటూ వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లు చేశారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

బుధవారం ,29-10-2025

## లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన మునిసిపల్ చైర్మన్ రఫాని





**చిలకలూరిపేట అక్టోబర్ 28 లక్ష్యం న్యూస్**

మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు తుఫాన్ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫ్ఫాని పట్టణం లోని కొని వార్డులలో పర్యటించారు.దానిలో భాగంగా రూతుడైక్ మెన్ కాలనీ, ఓగేరు వాగు పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలను అప్రమత్తం చేశారు. నరసరావుపేట రోడ్డు పక్కన ఉన్నటువంటి పలువురు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు మున్సిపల్ చైర్మన్ రఫ్ఫాని సహకారంతో పలువురు ప్రజలకు భోజనాలు ఏర్పాటు చేశారు.ఏదైనా ఇబ్బంద్దులు ఉంటే పురపాలక సంఘ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నెంబర్ 08647-253994కి గాని మునిసిపల్ కమీషనర్ కి గాని చైర్మన్ కిగాని తెలియజేయవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

## తుఫాన్ ముంపు బాధితులకు అక్షయ పాత్ర ఆహారం పంపిణీ కి సన్నద్ధం.

### పునరావాస కేంద్రాలకు అన్న క్యాంటీన్ ద్వార ఆహారం పంపిణీ.




**మంగళగిరి అక్టోబర్ 28 ( నేటి తెలుగు పత్రిక ప్రతినిధి)**

సీఎం చంద్రబాబు ఆదేశాలు మేరకు మంగళగిరి హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ , అన్నా కాంటీన్ ద్వారా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఆహార పంపిణీ కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందని, హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఆంధ్ర రీజియన్ ఉపాధ్యక్షులు విలాస దాస తెలిపారు. మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలోని ఆత్మకూరు అక్షయ పాత్ర అవరణ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ మార్గదర్శకత్వంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కేంద్రాలు కృష్ణా, ఎన్టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ఏలూరు, కోనసీమ జిల్లాల్లో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.ఈ ఆహార సేవా కార్యక్రమాలు ప్రభుత్వము చేపట్టిన ముందస్తు చర్యలు (మంథా) లో భాగం గా తుఫాన్ ప్రభావం ఎదురయ్యే అవకాశం నేపథ్యంలో పునరావాస కేంద్రాల్లో ప్రజలకు సమయానికి పోషకమైన ఆహారం పంపిణీ ప్రారంభించటం జరిగింది అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆహార పంపిణీ కార్యక్రమాలను మరింత విస్తరించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

## పునరావాస కేంద్రాల్లో చక్కటి ఆహారం అందిస్తున్న కూటమి ప్రభుత్వం

### మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు



**కోడూరు: 999**

తుఫాన్ కారణంగా ఏర్పాటు చేసిన పునరవస కేంద్రాలలో కూటమి ప్రభుత్వం చక్కటి ఆహారాన్ని పునరావాస కేంద్రంలో ఉన్న బాధితులకు అందిస్తుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు అన్నారు. సోమవారం సాయంత్రం స్వతంత్రపురంలోని పునరవాస కేంద్రంలో ఉంటున్న బాధితులకు ఆహారాన్ని టీడీపీ నేతలువడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వం సూచనలను పాటించాలని, అందరికి కూడా అన్ని రకాల సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మందపాకల, కోడూరు నీటి సంఘం అధ్యక్షులు అప్పికట్ల రవీంద్రబాబు, బోలిశెట్టి వెంకటేష్,పూత బోయిన శ్రీనివాసరావు, కాగిత శివప్రసాద్, పిల్లి మల్లికార్జునరావు, కొక్కిలి గడ్డ జాన్ విల్సన్, తాత పోతురాజు, వీరంకి వెంకటేశ్వరరావు, బొడ్డు వెంకన్న కోట రత్నాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## 'మొంథ తుఫాన్ సందర్భంగా సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం పంచితే కఠిన చర్యలు"

### - జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్.,



**అనకాపల్లి లక్ష్యం ప్రతినిధి.**

అనకాపల్లి, అక్టోబర్ 28: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్. తెలిపారు. ప్రస్తుతం మొంథ తుఫాన్ ప్రభావం నేపథ్యంలో ప్రజల భద్రత కోసం అనకాపల్లి జిల్లా పోలీసులు మరియు జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉన్నారని చెప్పారు.ఈ సందర్భంగా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, "సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లు మరియు వాట్సాప్ గ్రూపుల్లో తప్పుడు సమాచారం, వదంతులు, భయాందోళన కలిగించే పోస్టులు చేయరాదు అని. అటువంటి తప్పుడు సమాచారాన్ని పోస్ట్ చేసిన లేదా ఫార్వర్డ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు.ప్రజలు కేవలం ప్రభుత్వం, వాతావరణ శాఖ మరియు జిల్లా పోలీసు అధికారుల అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మాలని, రూమర్లను వ్యాప్తి చేయకుండా సహకరించాలని ఎస్పీ గారు సూచించారు.

జిల్లా ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఎస్పీ తుహిన్ సిన్హా గారు పేర్కొన్నారు.అంతేకాకుండా, ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్. ఈ రోజు అనకాపల్లి పట్టణంలోని ఆర్.ఓ. ఆఫీస్ మరియు గుండాల వద్ద ఉన్న ఎన్.డి.ఆర్.ఎఫ్ సిబ్బందిని కలిశారు.ఈ సందర్భంగా ఆయన వారికి సూచిస్తూ, "జిల్లా పరిధిలో ఎక్కడైనా అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించి, ప్రాణ, ఆస్తి రక్షణ చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలి" అని ఆదేశించారు.మొంథ తుఫాన్ ప్రభావం తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే పోలీసు లేదా అత్యవసర సేవలను సంప్రదించాలని ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు.

## తుపాను ప్రభావిత ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

### - నష్ట నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం

విశాఖపట్నం-ఎండాడ, లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 28:బి విశాఖపట్నం

మొంథా తుపాను నేపథ్యంలో జీవీఎంసీ 8వ వార్డులోనూ.. ఆనందపురం, పద్మనాభం మండలాల్లో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం విస్తృతంగా పర్యటించారు. అధికారులను అప్రమత్తం చేసి.. ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**రుషికొండ బీచ్ లో..**

రుషికొండ బీచ్ పరిసరాల్లో సముద్ర ఉద్ధృతిని పరిశీలించి తుఫాను ప్రభావం తట్టుకునేలా సన్నద్ధం కావాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజల కోసం ఏర్పాటు చేసిన తుఫాను రక్షిత కేంద్రాల గురించి తెలుసుకున్నారు. ఈ కేంద్రాల్లో ఆహారం, మంచినీటి కొరత రానివ్వకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సీతకొండ వద్ద విరిగిపడిన కొండ చరియలను పరిశీలించి, ప్రమాదాలకు ఆస్కారమున్న ప్రాంతాల్లో ప్రజల్ని అప్రమత్తం చేయాలని చెప్పారు. జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, ఏపీ కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు పంచకర్ల సందీప్, కార్పొరేటర్ లొడగల అప్పారావు, కూటమి నేతలు చిక్కాల విజయ్ బాబు, చెట్టుపల్లి గోపి, దొరబాబు, మంగాదేవి అక్కరబోయిన రాంబాబు చెట్టుపల్లి సన్యాసిరావు పాసి త్రినాధ్, నాగోతి సత్యనారాయణ, కానూరు అచ్యుతరావు, నాగోతి సూర్యప్రకాష్ పాల్గొన్నారు.



**శిర్లపాలెంలో..**

ఆనందపురం మండలం శిర్లపాలెం గ్రామంలో తుఫాను ప్రభావంతో కోతకు గురైన కల్వర్టు పరిశీలించి.. వెంటనే చర్యలు చేపట్టాలని మండల అధికారులను ఆదేశించారు. ఎమ్మార్వో జి.శ్రీనుబాబు, ఎండీఓ జానకి, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో సమావేశమై ముంపునకు గురైన పొలాలను గుర్తించి.. వాటి జాబితాలను తయారు చేయాలని చెప్పారు. పొడుగుపాలెం గ్రామంలో ఉద్ధృతంగా ప్రవహిస్తున్న పంట కాలువలు కల్వర్టులను పరిశీలించారు. మండల టీడీపీ అధ్యక్షుడు తాత్రాజు అప్పారావు, శిర్లపాలెం సర్పంచ్ అప్పలనాయుడు, తర్లువాడ సర్పంచ్ బి.ఆర్.బి. నాయుడు, ఎంపీటీసీ రెడ్డి బాబు, పార్టీ నాయకులు గంగ్రెడ్డి సోమినాయుడు, స్వామి, శివాజీ, రేగాని ఆదినారాయణ, లక్ష్మణరావు, సత్య వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**పాంగ్రంగి బ్రిడ్జిని పరిశీలించిన గంటా**

పద్మనాభం మండలంలో పూర్తిగా కోతకు గురైన పాంగ్రంగి బ్రిడ్జి ప్రాంతాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు. పాంగ్రంగి గ్రామ సచివాలయంలో ఎమ్మార్వో ఆనంద్, ఎండీఓ రూపేష్, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో సమావేశమై నదీ ప్రవాహ వేగాన్ని దృష్టిలో ఉంచుకొని.. ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. తుపాను తీవ్రత వివరించి ప్రజల్ని అప్రమత్తం చేయాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మండలంలో అన్ని గ్రామాల్లో తుఫాను ప్రభావంతో దెబ్బ తిన్న పంట నష్టం అంచనా వేయడానికి జాబితా తయారు చేయాలని ఆదేశించారు. తుఫాను రక్షిత బృందాలను అన్ని గ్రామాల్లో అందుబాటులో ఉంచాలని, తుఫాను రక్షిత కేంద్రాల్లో ఆహార, మంచినీటి వసతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు కోరాడ రమణ, నాయకులు చిక్కాల విజయ్ బాబు, కసిరెడ్డి దామోదర్ రావు, కాళ్ల నగేష్ కుమార్, కె. రామరాజు, అన్నమయ్య, కాళ్ళ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను ముందస్తు చర్యలుయుద్ధప్రాతిపదికనప్రధాన కాలువ పూడికతీత పనులు

**చిలకలూరిపేట అక్టోబర్ 28 లక్ష్యం న్యూస్**

తుఫానుముప్పు నేపథ్యంలో పట్టణంలో మురుగునీటి పారుదలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలను మున్సిపాలిటీ అధికారులు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా, ముఖ్యంగా వర్షపు నీరు నిలిచే సమస్యను నివారించేందుకు ఓల్డ్ బరన్ నగర్ ప్రధాన కాలువలో పేరుకుపోయిన పూడికలను తొలగించే పనులు యుద్ధప్రాతిపదికన ప్రారంభించారు.భారీ వర్షాల సమయంలో మురుగునీరు సాఫీగా పారేలా చూడటం ఈ పనుల ప్రధాన ఉద్దేశం. ఎలాంటి పరిస్థితినైనా సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలనే లక్ష్యంతో మున్సిపల్ సిబ్బంది ఈ పూడికతీత పనులను చురుకుగా నిర్వహిస్తున్నారు. అత్యవసర పనులను మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా, ఆయన దగ్గరుండి పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ, సిబ్బందికి ఎప్పటికప్పుడు తగిన సూచనలు ఇస్తున్నారు. పూడికతీత పనులు వేగంగా,ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.వీరితోపాటు డివిజన్-2 సానిటరీ ఇన్‌స్పెక్టర్ సునీత, మేస్త్రీలు, పారిశుధ్య సిబ్బంది ఈ పనుల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. పట్టణంలో మురుగునీరు నిలవకుండా డివిజన్-2 పరిధిలో పారిశుధ్య పనులను కూడా అధికారులు పర్యవేక్షిస్తున్నారు.



## వసతిగృహాలను సందర్శించిన బీసీ సంక్షేమ శాఖా మంత్రి సవిత,ఎంపీ లావు, శాసనసభ్యులు కన్నా..



**బీసీ వెల్ఫేర్ పాఠశాల,**

**సత్తెనపల్లి,అక్టోబర్ 28(లక్ష్యం న్యూస్):**

ముప్పాళ్ళ మండలం మాదలలో మహాత్మా జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ పాఠశాలను, రాజుపాలెం మండల కేంద్రంలో బీసీ వెల్ఫేర్ వసతి గృహాలను తనిఖీలు చేసిన బీసీ సంక్షేమశాఖ మంత్రివర్యులు సవిత , పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ...విద్యార్థులతో మాట్లాడి మంత్రి సవిత సమస్యలు తెలుసుకున్నారు. మంత్రి వర్యులు సవిత, శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ, పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.మంత్రి సవిత మాట్లాడుతూ..మొంథా తుఫాన్ దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని, వార్డెన్లు 24 గంటలు హాస్టళ్లలో ఉండాల్సిందేనని తెలియజేశారు.విద్యార్థులకు కాచి చల్లార్చిన నీరు, తాజా ఆహారం మాత్రమే ఇవ్వాలని,హాస్టళ్ల విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు..విద్యార్థుల్లో అనారోగ్య లక్షణాలు తక్షణమే వైద్యం అందించాలని తెలిపారు..శాశ్విత భవన నిర్మాణాలకు కృషి చేస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు. సత్తెనపల్లి నియోజకవర్గంలోని రాజుపాలెం కేంద్రంగా బీసీ బాలుర వసతి గృహం, మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల వసతి గృహాలకు శాశ్వత భవన నిర్మాణాలకు కృషి చేస్తానని బీసీ వెల్ఫేర్ మంత్రి సవిత చెప్పారు. మండలంలోని రాజుపాలెం గ్రామంలో శిధిలావస్థకు గురైన బీసీ బాలుర వసతి గృహాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత వసతి గృహంలోని గదుల లోపలికి వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.... ఈ వసతి గృహంలో ఎంతమంది పిల్లలు ఉన్నారని అధికారులను అడిగారు. 120 మంది పిల్లలు ఉన్నారని సమాధానం చెప్పడంతో ఎక్కువ మందే ఉన్నారు, వారందరిని సురక్షిత భవనంలోకి తరలించాలని ఆదేశించారు. సురక్షిత భవనము తీసుకొని పిల్లలందరినీ అందులోకి తరలించాలని చెప్పారు. సంబంధిత శాఖ అధికారి ఈ భవన మరమ్మత్తుల నిమిత్తం రూ 4 లక్షలు పైన నిధులు మంజూరయ్యాయని చెప్పగా ఈ వసతి గృహానికి రూపాయి ఖర్చుపెట్టిన వేస్ట్ అని అన్నారు. వెంటనే భవనమును అద్దెకు తీసుకొని పిల్లలను అందులోకి మార్చాలని చెప్పారు. నూతన భవన నిర్మాణానికి ఇక్కడ ఎంత స్థలం ఉందని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ భవనం నిర్మాణంతో పాటు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సమీపంలో కేటాయించిన స్థలంలో మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల వసతి గృహాన్ని కూడా నిర్మించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.





**ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ...**


చదువుపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని తెలిపారు. మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో శిథిలావస్థలో ఉన్న బీసీ బాలుర వసతి గృహాన్ని మంత్రి సవిత ,స్థానిక శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మనిషికి ఆహారం తర్వాత చదువు ఎంతో అవసరమని చెప్పారు.శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ కోరిన విధంగా బీసీ బాలుర వసతి గృహం, మహాత్మా జ్యోతిబా పూలే బాలికల వసతి గృహ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.



**శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ..**

ప్రస్తుతం నెలకొన్న వాతావరణ దృష్ట్యా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీ వసతి గృహాల్లో పరిస్థితి ఎలా ఉందో చూడమని మంత్రి సవితకు చెప్పడంతోనే, ఆమె స్వయంగా వచ్చి రాజుపాలెంలో ఉన్న బీసీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించటం అభినందనీయమన్నారు. బీసీ బాలుర వసతి గృహంతో పాటు మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల వసతి గృహాన్ని నిర్మించేందుకు హామీ ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ,మండల, గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఘనంగా అచ్చుకోల మురళి కృష్ణ పుట్టినరోజు వేడుకలు..




**చిలకలూరిపేట అక్టోబర్ 28 లక్ష్యం న్యూస్**

నియోజకవర్గ రాధా రంగా మిత్రమండలి కన్వీనర్, జనసేన పార్టీ నాయకులు అచ్చు కోల మురళీకృష్ణ పుట్టినరోజు వేడుకలు పట్టణంలోని రైతు బజార్ వెనుక గల రాధా రంగా మిత్రమండలి కార్యాలయం నందు మిత్రమండలి కుటుంబ సభ్యులు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తల మధ్య ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బత్తినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అచ్చు కోల మురళీకృష్ణ 40 సంవత్సరాల నుండి టిడిపి పార్టీలో క్రియాశీలక సభ్యునిగా వ్యవహరించారని పార్టీ బలోపేతానికి తన వంతుగా ఎంతో కృషి చేశారని అన్నారు. ఇప్పుడు జనసేన పార్టీ నాయకులుగా, రాధా రంగా మిత్రమండలి నియోజకవర్గ కన్వీనర్ గా నిరు పేద విద్యార్థులకు, అనారోగ్యంతో చికిత్స పొందుతున్న రోగులకు, ఆర్థికపరంగా పేదరికంలో ఉన్నటువంటి పేదవారికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆయన కొనియాడారు. వెంకటేశ్వర స్వామి, త్రికోటేశ్వర స్వామి ఆశీస్సులు ఆయనకు ఉండాలని కోరారు. అనంతరం పూలదండలతో, దుశ్యాలువాతో ఆయన్ని ఘనంగా సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అచ్చు కో ల మురళీకృష్ణ మాట్లాడుతూ... భగవంతుడు ఇచ్చిన ఆయురారోగ్యాలతో మిత్ర మండలి ద్వారా విద్యార్థులకు, ఆరోగ్యం సరిగా లేని వారికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నానన్నారు. నా పుట్టినరోజు సందర్భంగా నన్ను స్వయంగా కలిసి మరియు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నానని వారందరికీ కార్తీక మాసం సందర్భంగా శివానుగ్రహం కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటుననీ అన్నారు. ఈ కార్యక్రమంలో మిత్ర మండలి సభ్యులు , జనసేన పార్టీ, నాయకులు, కార్యకర్తలు , కాపు సంఘం నాయకులు, మురళీకృష్ణ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ 12 గంటలే కీలకం.. మరింత అప్రమత్తంగా ఉందాం...



- మంగళవారం రాత్రి 10 నుంచి 12 గంటల మధ్య మొంథా తీరం దాటే అవకాశం
- ఎంపీ భరత్, కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తో కలిసి వివరాలు వెల్లడించిన అజయ్ జైన్

**విశాఖపట్టణం,లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 28**

మొంథా తుపాను మంగళవారం సాయంత్రం 5.00 గంటల సమయానికి కాకినాడ తీరానికి 120 కి.మీ. దూరంలో ఉందని, రాత్రి 10 నుంచి 12 గంటల మధ్యలో రాజోలు వద్ద తీరం దాటే అవకాశం ఉందని కోస్తాంధ్ర 9 జిల్లాల తుపాను ప్రత్యేకాధికారి, రాష్ట్ర స్పెషల్ సీఎస్ అజయ్ జైన్ పేర్కొన్నారు. ఈ 12 గంటలు చాలా కీలకమని, మనమంతా మరింత అప్రమత్తంగా ఉందామని పిలుపునిచ్చారు. అధికార యంత్రాంగం చేపట్టిన చర్యలు చాలా వరకు ఆస్తి, ప్రాణ నష్టం చేకూరకుండా సత్ఫలితాలను ఇచ్చాయని ఉద్ఘాటించారు. విశాఖపట్టణం ఎంపీ భరత్, కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ లతో కలిసి కలెక్టరేట్ వీసీ హాలులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మొంథా తుపాను తాజా వివరాలను వెల్లడించారు. శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు ఉన్న తొమ్మిది జిల్లాల్లో మొంథా ప్రభావం ఉంటుందని, ప్రధానంగా కాకినాడ, కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలపై తీవ్ర ప్రభావం ఉంటుందని చెప్పారు. 9 జిల్లాల్లో 554 క్యాంపులు ఏర్పాటు చేశామని, 31,600 మందిని తరలించామన్నారు. కోనసీమ జిల్లా వాసులు బైటకు రావద్దని హెచ్చరికలు చేస్తున్నామన్నారు. కొబ్బరి, పామ్ ట్రీలు విరిగిపడే ప్రమాదం ఉందని, కోనసీమలో పవర్ సప్లైకి విఘాతం కలిగే అవకాశం ఉందని అజయ్ జైన్ పేర్కొన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా 18 వేల విద్యుత్ స్తంభాలను సిద్ధంగా ఉంచామని వివరించారు. కోనసీమ జిల్లా మామిడికుదురులో చెట్టుపడి 48 ఏళ్ల మహిళ దురదృష్టవశాత్తు మృత్యువాత పడిందని విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన మినహా ఎక్కడా ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని స్పష్టం చేశారు. మరీ అత్యవసరమైతే తప్ప ఎవరూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు.

**ప్రతి చోటా తక్షణ సహాయక బృందాలను అందుబాటులో ఉంచాం : జిల్లా కలెక్టర్**

27వ తేదీ ఉదయం నుంచి 28వ తేదీ ఉదయం 8.30 గంటల వరకు విశాఖపట్టణం జిల్లాలో 147 మి.మీ. వర్షపాతం నమోదైందని, 28వ తేదీ ఉదయం 8.30 నుంచి సాయంత్రం 3.00 గంటల వరకు 1.3 సెం.మీ. వర్షపాతం నమోదైందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. సోమవారంతో పోల్చితే మంగళవారం జిల్లాలో వర్షపాతం తగ్గిందని స్పష్టం చేశారు. ఎక్కడా ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని, జీవీఎంసీ పరిధిలోని 10 జోన్లలో జోన్ కు రెండేసి చొప్పున క్యూ.ఆర్.టి. బృందాలను అందుబాటులో ఉంచామని చెప్పారు. ఎప్పటికప్పుడు చెట్ల కొమ్మలను, డ్రెయిన్లలో పూడికను తొలగిస్తున్నామని వివరించారు. కొండవాలు ప్రాంతాల్లో ప్రజలను సమీపంలోని పునరావాస కేంద్రాలకు తరలించామని పేర్కొన్నారు. ప్రస్తుతం 8 క్యాంపుల్లో 144 మంది పునరావాసం పొందారని వివరించారు. ములగాడ, సీతకొండ వద్ద కొండచరియలు విరిగిపడ్డాయని, ఇతర చోట్ల రాళ్లు జారాయని పేర్కొన్నారు. మేఘాద్రి గెడ్డలో 6,000 క్యూసెక్కులు ఇన్ ఫ్లో, 7,000 క్యూసెక్కులు ఔట్ ఫ్లో ఉందని చెప్పారు. జిల్లాలోని 14 చెరువులు ప్రమాదకరకర స్థితిలో ఉన్నాయని, ప్రజలను అప్రమత్తం చేయటంతో పాటు పునరావాస కేంద్రాలకు తరలించామని పేర్కొన్నారు. 119 చెట్లు కూలిపోగా 60 తొలగించామన్నారు. 9 విద్యుత్ స్తంభాలు పడిపోగా ఏడింటిని పునరుద్ధరించామన్నారు. 16 యూజీడీ డ్రెయిన్లు పొంగిపొర్లగా మంగళవారం సాయంత్రం నాటికి తొమ్మిదింటిని సరి చేశామని, పనులు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. 29 చోట్ల నీరు నిలిచిపోగా 22 చోట్ల పునరుద్ధరణ చర్యలు చేపట్టామన్నారు. 8 గోడలు కూలిపోగా 4 చోట్ల చర్యలు చేపట్టామన్నారు. తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా 35 ట్యాంకులను అందుబాటులో ఉంచామని కలెక్టర్ వివరించారు. 2 ఎన్డీఆర్ఎఫ్, 1 ఎస్టీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని, వాటిలో 90 మంది సిబ్బంది ఉంటారని పేర్కొన్నారు. ప్రజలు ఏమైనా అత్యవసరమైతే హెల్ప్ లైన్ 0891-2590100, 96669 09192, 180042 500009 నంబర్లను సంప్రదించాలని సూచించారు. తుపాను తీవ్రత దృష్ట్యా బుధవారం కూడా విద్యా సంస్థలకు సెలవు ప్రకటించామని కలెక్టర్ పేర్కొన్నారు.

**సరదాలకు ఇది సమయం కాదు.. ఎవరూ బయటకు రావొద్దు : ఎంపీ**

కొంతమంది బీచ్ లో సెల్ఫీలు తీసుకోవటం కనిపించిందని, దయచేసి అలా ఎవరూ చేయొద్దని, సరదాలకు ఇది సమయం కాదని ఎంపీ భరత్ హితవు పలికారు. అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావొద్దని విజ్ఞప్తి చేశారు. అధికార యంత్రాంగం బాగా పని చేసిందని, క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించానని, అధికారులు, సిబ్బంది పక్కా చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఫర్వాలేదు కానీ, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉంటుందని, కావున ప్రజలు సమాచారం కోసం ఫోన్లను ఛార్జింగ్ పెట్టుకోవాలని సూచించారు. 11 ఏళ్ల క్రితం హుద్ హుద్ చేసిన నష్టం గురించి మనందరికీ తెలుసు.. ఇప్పుడు అలాంటి నష్టం వాటిల్లకూడదని దేవుణ్ని ప్రార్థిస్తున్నాను. కాకినాడ, కోనసీమ ప్రజలకు ఏమీ కాకూడదని, ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకూడదని భగవంతున్ని వేడుకుంటున్నానని ఎంపీ భరత్ పేర్కొన్నారు. రాష్ట్రంలో, జిల్లాల్లో అనుభవం కలిగిన నేతలు, అధికారులు ఉన్నారని, అనుకోని రీతిలో ఏమైనా జరిగినా తక్షణమే పునరుద్ధరించే శక్తి వారికుందని ధీమా వ్యక్తం చేశారు

## "మొంథా" తుఫాను కారణంగా ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలి

### - విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,

విజయనగరం లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 28::

"మొంథా" తుఫాను నేపధ్యంలో భద్రతా చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ అక్టోబరు 28న గొర్రిపాటి బుచ్చి అప్పారావు (తాటిపూడి) రిజర్వాయరును పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా రిజర్వాయర్‌చేరిన నీటి మట్టంను, ప్రమాద స్థాయిని పరిశీలించారు. డ్యాంలో గరిష్ట నీటి నిల్వల గురించి, నీటి మట్టం ప్రమాదపుఅంచును చేరుకొంటే ఎటువంటి చర్యలు చేపడతారని జిల్లా ఎస్పీ స్థానికులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిజర్వాయరు నుండి నీటిని విడుదల చేస్తే రిజర్వాయరు క్రింద ఏమైనా ముంపు గ్రామాలుంటాయా? అని అధికారులను జిల్లా ఎస్పీప్రశ్నించారు. రిజర్వాయరు నుండి నీటిని విడుదల చేసినా ఎటువంటి ప్రమాదం ఉండదని, ముంపు గ్రామాలేమీ లేవనిఅధికారులు జిల్లా ఎస్పీకి వివరించారు. తుఫాను ప్రభావం తీవ్రంగా ఉన్నందున ప్రజలందరూ అమ్రుత్తంగా ఉండాలని,రిజర్వాయరు నుండి నీటిని విడుదల చేసినా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా క్రింది గ్రామాలను హెచ్చరించాలని,ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశించారు.అనంతరం, జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ గంట్యాడ పోలీస్ స్టేషన్ను సందర్శించి, తుఫాను నేపథ్యంలో తీసుకున్న ముందస్తు జాగ్రత్తలను అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. మండలంలో కురుస్తున్న భారీ వర్షాలు ప్రజలపై ఏవిధమైన ప్రభావం చూపుతున్నది అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని, తుఫాను తీరం దాటే సమయంలో వర్షాలు, ఈదురు గాలులు మరింత పెరిగే అవకాశం ఉన్నందున ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఇతర శాఖల అధికారులతో సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. తుఫాను ఎదుర్కొనేందుకు ప్రజలను అప్రమత్తం చేసేందుకు ప్రభుత్వం జారీ చేసే ఆదేశాలు ఎప్పటికప్పుడు ప్రజలకు చేరేలా సమాచార వ్యవస్థను రూపొందించు కోవాలన్నారు. కొంతమంది వ్యక్తులు చెరువు గట్లు, కట్టలు తెగి పోయాయని, వరద గ్రామాల్లోకి వచ్చేస్తుందని, డబ్బులు పంచుతున్నారని ప్రజలను ప్రలోభపెట్టేందుకు, భయాందోళనలకు గురి చేసే వ్యక్తులపై నిఘా పెట్టాలని సిబ్బందిని, అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఉద్దేశ్య పూర్వకంగా అసత్యాలను ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు చేపట్టడంతోపాటు,వారిపై రౌడీ షీట్లను నమోదు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశించారు.జిల్లా ఎస్పీ వెంట విజయనగరం ఇన్చార్జ్ డిఎస్పీ ఆర్.గోవిందరావు, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, విజయనగరం



రూరల్ సిఐ బి.లక్ష్మణరావు, ఎస్ఐ సాయికృష్ణ ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తుఫాన్తో ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి...

### శాసనసభ్యులు కన్నా..



పూడికతీత పనులను పరిశీలిస్తున్న శాసనసభ్యులు కన్నా, తదితర నాయకులు..



**సత్తెనపల్లి,అక్టోబర్ 28(లక్ష్యం న్యూస్):**

సత్తెనపల్లి పట్టణం నరసరావుపేట రోడ్ లోని కల్వర్టును మరియు మాచర్ల రోడ్డులోని కల్వర్టు పూడికతీత పనులను శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పరిశీలించారు.. మొంథా తుఫాన్ వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలనీ,తూఫాన్ పై అధికారులు అప్రమత్తంగా ఉండాలనీ, తుఫాన్ తో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని కన్నా తెలియజేశారు.పునరావాస శిబిరాల సమాచారం ఎప్పటికప్పుడు ప్రజలకు అందించాలనీ, తుఫాన్ దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ,విద్యుత్కు అంతరాయం, తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలనీ,అత్యవసరమైతేనే ప్రజలు బయటకు రావాలని కన్నా సూచించారు.తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక అధికారుల నియామకం చేసి, లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్ల చర్యలు చేపట్టాలని కన్నా సూచించారు.అధికారులు అప్రమత్తంగా ఉండాలంటూ శాసన సభ్యులు కన్నా ఆదేశాలు జారీ చేశారు..



## తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో కార్పొరేటర్ మొల్లి హేమలత పర్యటన.

**అధికారులను అప్రమత్తం చేసి యుద్ధ ప్రాతిపదికన రక్షణ చర్యలు**

మధురవాడ: 'మొంథా' తుఫాన్ ప్రభావంతో మధురవాడ ప్రాంతంలో సోమవారం రాత్రి నుంచి మంగళవారం మధ్యాహ్నం వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షం జనజీవనాన్ని అతలాకుతలం చేసింది. ఏకధాటిగా కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలతో పాటు ముఖ్యంగా కొండవాలు ప్రాంతాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.కాలువలు పొంగిపొర్లాయి,ఇళ్లలోకి నీరు చేరింది.ఈవిపత్కర పరిస్థితుల నేపథ్యంలో, జీవీఎంసీ 5వ వార్డ్ కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు మొల్లి హేమలత అప్రమత్తమై వెంటనే రంగంలోకి దిగారు.జోరు వానను సైతం లెక్కచేయకుండా శారదనగర్, అయ్యప్పనగర్, సాయిరాంకాలనీ, స్వయంకృషినగర్ వంటి కొండవాలు ప్రాంతాలలో పర్యటించి,ప్రజలకు భరోసా కల్పించారు.తక్షణ చర్యలు, పునరావాస కేంద్రాల ఏర్పాటు:కార్పొరేటర్ హేమలత వెంటనే జీవీఎంసీ అధికారులకు స్థానిక సమస్యలను వివరించి,తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఆమె చొరవతో మారికవలసలోని కళ్యాణ మండపంలో ప్రత్యేక పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. అవసరమైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా ప్రజలు సురక్షిత ప్రాంతాలకు,ఈ పునరావాస కేంద్రాలకు చేరుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కార్పొరేటర్ మొల్లి హేమలత, జోనల్ కమిషనర్ కె. కనకమహాలక్ష్మి వారితో కలిసి 5వ వార్డ్ JNNURM PP-1 కాలనీలోరోడ్డు నీటితో నిండిన పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా రహదారిపై నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న ఓ కళాశాల గోడను గుర్తించారు. యాజమాన్యంతో చర్చించి, జేసీబీ సాయంతో కాలువను ఏర్పాటు చేయించి నీరు సజావుగా వెళ్లేందుకు మార్గం సుగమం చేశారు. అలాగే, జలమయమైన అయోధ్యనగర్ లే-అవుట్ ప్రాంతాన్ని కూడా ఆమె పర్యటించారు.ఇంతటి కష్టకాలంలో, జోరు వర్షంలోనూ యువ కార్పొరేటర్ మొల్లి హేమలత ప్రజల పక్షాన నిలబడి, వారి కష్టాలను అధికారులకు వివరిస్తూ, సమన్వయం చేసిన తీరును స్థానిక ప్రజలు ముక్తకంఠంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ శాంతి రాజు, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ రాజా రవి, డి ఇ మణికుమార్, ఏ ఈ తిరుమలరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ కాకర శ్రీనివాస్, సచివాలయ కార్యదర్శులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాలను పరిశీలించిన బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రావు



**గుంటూరు అక్టోబర్ 28 (లక్ష్యం న్యూస్)::**

భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు ఆధ్వర్యంలో మంద తుఫాను ఉధృతంగా కురుస్తున్న వర్షాలు కారణంగా స్థానిక మిర్చి యార్డు నందు నగర శివార్లలో నివసిస్తున్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తీసుకువచ్చి నివాసమించారని తెలుసుకొని అక్కడ వారి బాగోగులు తెలుసుకొని తగిన ఏర్పాట్లు పరిశీలించి విచారించి వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల సహాయాలు ప్రభుత్వం అందిస్తుందని వారికి చెప్పడం జరిగింది. వారికి ఎటువంటి ఆరోగ్య సమస్యలు రాకుండా తగిన మందులు వెంటనే అందుబాటులో ఉంచాలని నాణ్యమైన ఆహారం అందించాలని వారిని కోరడం జరిగింది జరిగింది. అనంతరం బొంగరాల బీడు లో ఉన్న సంచార అర్ధ సంచార జాతుల వారిని కలిసి వారి ఇబ్బందులు కూడా విచారించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శులు దేసు సత్యనారాయణ భజరంగ్ రామకృష్ణ బిజెపి మజ్దూర్ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ నాయకులు కెవి సుబ్బారావు గారు మాజీ ప్రధాన కార్యదర్శులు చిరకా కుమార్ గౌడ్ వైవి సుబ్బారావు మహిళా మోర్చా నాయకులు ఏలూరి లక్ష్మి బాదం శ్రీనివాస్ తోట గోపి మరియు పార్టీ కార్యకర్తలు అభిమానులు సానుభూతిపరులు కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయడం జరిగినది

## ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే బీజేపీ ఫ్లోర్ లీడర్ పీ. విష్ణుకుమార్ రాజు బీచ్ రోడ్ ప్రాంతాన్ని సందర్శించారు



**విశాఖపట్నం లక్ష్యం ప్రతినిధి అక్టోబర్ 28**

తుఫాన్ కారణంగా సముద్ర తీర ప్రాంతంలో ఏర్పడిన గాలి, అలల ప్రభావాన్ని పరిశీలించిన సందర్భంగా ప్రజలను జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ %-% "ప్రజలు అవసరం లేకుండా బీచ్ ప్రాంతానికి రావద్దు. ఇంట్లో సురక్షితంగా ఉండండి. ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే జిల్లా కలెక్టర్ గారికి లేదా స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వండి" అని సూచించారు.ఈ సందర్భంగా ఆయన పోలీసులు, లైఫ్ గార్డులు ప్రజల రక్షణ చర్యలపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అలాగే ఈరోజు స్ట్రీట్ లైట్లు సకాలంలో ఆన్ అయ్యేలా చూసుకున్నారు.ఈ సందర్భనలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నజీర్ , జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ బాబు సిబోయసిస్ ఛైర్మన్ ఓ .నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్నకు తోడుగా సత్య అన్న - నియోజకవర్గ ప్రజలకు అండగా శివన్న

### ప్రభుత్వం తీసుకున్న చర్యలు ప్రజలను ఎంతగానో అప్రమత్తం చేశాయి: శివన్న



**చెరుకుపల్లి అక్టోబర్ 28( లక్ష్యం న్యూస్):-అనగాని బ్రదర్స్**

రేపల్లె ప్రాంతాన్ని.. ప్రజల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ప్రజానాయకులు ఈ రామలక్ష్మణులు మన రేపల్లె ప్రాంతానికి దొరకడం మనందరి అదృష్టం రేపల్లెలో ప్రతి పల్లె సంతోషిస్తుంది వారిని చూసుకునిరేపల్లె ప్రజల నమ్మకం ధైర్యం అనగాని ఎండనకా వాననకా తుఫాన్ ని సైతం లెక్కచేయకుండా ప్రజలు ఎవరూ ఇబ్బందులు పడకూడదు అన్న ఉద్దేశ్యంతో తుఫాన్ ని సైతం లెక్కచేయకుండా ప్రజలకోసం జిల్లా నియోజకవర్గ అధికారులు నాయకులతో సమన్వయం చేస్తూ ఎప్పటికప్పుడు ప్రజలకు సూచనలు ఇస్తూ మీకే అవసరం వచ్చినా నేనున్నాను ఉంటున్నారు ఇంతకంటే ఉంటున్నారుమనకు ఇంకేం కావాలిప్రజలు కోరుకున్న ప్రజానాయకులు ఎప్పుడు ప్రజలతోనే ప్రజలు ఎప్పుడూ ప్రజానాయకులతోనే...సత్యన్న-శివన్న

## మొంథా తుఫాన్ నేపథ్యంలో జిల్లా స్థాయి కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షణ

### జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి సమీక్ష



అనకాపల్లి లక్ష్యం ప్రతినిధి అక్టోబర్28:మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా వర్షాలు, గాలులు కొనసాగుతున్న సందర్భంలో, తుఫాన్ పరిస్థితిని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి సమీక్షించారు.జిల్లాలోని తీరప్రాంత, లోతట్టు ప్రాంతాల పరిస్థితి, ముంపు ప్రభావిత గ్రామాలు, తుఫాన్ పునరావాస కేంద్రాల ఏర్పాట్లు, రవాణా, విద్యుత్, తాగునీరు, ఆరోగ్య సదుపాయాలపై అధికారులు సమగ్రంగా సమాచారం అందించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ మండల స్థాయిలో నియమిత ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని, ప్రతి పునరావాస కేంద్రంలో తగిన ఆహారం, తాగునీరు, వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉంచాలని సూచించారు.జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి మాట్లాడుతూ తుఫాన్ సమయంలో సహాయక బృందాలు, ఎమర్జెన్సీ సర్వీసులు 24 గంటలు సిద్ధంగా ఉండాలని, విభాగాధికారులు సంబంధిత గ్రామాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.కమాండ్ కంట్రోల్ రూమ్లో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మానిటరింగ్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా అందిన సమాచారం, పునరావాస కేంద్రాల స్థితి, అవసరమైన చర్యలను ఈ కేంద్రం ద్వారా నిరంతరం సమీక్షిస్తున్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO